సంపుటి 26 సంచిక 106 మే 2018

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



**Vahini**

వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన

మా చిరునామా - **vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

# విషయ సూచిక


సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి.......... 2

సెక్రెటరీ రిపోర్ట్ – సతీష్ వరదరాజు.......... 3


## శీర్షికలు


శ్రీసాయి లీలామృతధార – త్యాగరాజు ఆత్రేయపురపు.......... 6

వైద్య జ్యోతిష్యం - పి.వి.ఎల్.కె. ప్రసాద్.......... 10

జగద్గురువులు – మధు మద్దాలి.......... 14

తెలుగు వవ్యాకరణం – శ్రీ కట్టుపల్లి ప్రసాద్.......... 17

అమ్మ భాషలో గొప్పతనం– విజయ గొల్లపూడి.......... 22

మన భాషని మరవొద్దు - మూర్తి చెన్నాప్రగడ.......... 23

Natures Valley – ప్రణవి గొల్లపూడి .......... 25

తాత నులకమంచం - మూర్తి చెన్నాప్రగడ .......... 26

అబద్ధాల ప్రపంచం - యర్రంశెట్టి శాయి .......... 27

బొట్టు ప్రాముఖ్యత - బొగ్గవరపు మల్లికార్జునరావు.......... 29

హాస్యపుజల్లు - పెయ్యేటి శ్రీదేవి.......... 30

అమ్మ కళ్ళు – పెయ్యేటి రంగారావు .......... 33

యుగపురుషుడు - విజయ గొల్లపూడి.......... 37

సర్దుబాటులోనే సామరస్య జీవనం- అమరనాథ్ జాగర్లపూడి.......... 40

స్వాతి తిరునాళ్ ఆరాధనా ఉత్సవాలు - గిరిధర్ తిరుమలై.......... 42

Cold Technology - రాఘవి యారసి .......... 43

SMART Guru - విజయ గొల్లపూడి.......... 44

ఓట్స్ ఫ్రూట్ సలాడ్ - పెయ్యేటి శ్రీదేవి.......... 48

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

## సంపాదకీయం

తెలుగు వాహిని 'మే' నెల మాసపత్రిక సరి క్రొత్త ఫీచర్స్ తో మిమ్మల్ని అలరించడానికి మీ ముందుకు వచ్చేసింది. బహుశా ఈపాటికి మన సిడ్నీ లో తెలుగువారంతా సిడ్నీ తెలుగు అసోసియేషన్ రజతోత్సవ వేడుకలైన తరువాత సేద తీరుతూ ఉంటారనుకుంటున్నాము. ఒక వానజల్లులా, పుడమిపై పులకరింతలా, ఒక అలలా, వెల్లువలా మన తెలుగుగడ్డ నుంచి వచ్చిన కళాకారులు, local talents తో తెలుగువారు ఉగాది వేడుక సంబరాలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ప్రతి సభలో ఆట, పాటకి స్పందనగా చప్పట్లు మారు మ్రోగిస్తారు కదా. మరి వాహిని పత్రిక చదవగానే ఏవీ మీ feedbacks? మీరు వాహిని చదవగానే నచ్చిన అంశం పై మీ విలువైన అభిప్రాయాన్ని మాకు పంపండి. వారిలో ఇద్దరినీ ఎంపిక చేసి వారికి తెలుగు **e-book బహుమతిగా** అందచేయబడుతుంది.

వాహిని పత్రికకై రచనలు పంపుతున్న రచయితల కృషి, శ్రమ అత్యంత అభినందనీయం. మారుతున్న కాలానికి అనుగుణంగా కాగితం, కలం స్థానంలో SMART screen పేపర్ గా, మన వేళ్ళు (fingers) pen గా మారటం తప్పనిసరి అయిపోయింది. ప్రతి ఒక్కరి చేతిలో iPhone, iPad మరియుTablets ఉంటున్నాయి కదా. ఈ సంచికలో తెలుగులిపి కూడా మీ keyboard లో add చేసుకోవడమెలాగో వివరించడం జరిగింది. గత సంచికలో ఛందస్సు వ్యాకరణం అధ్యయనం చేసారా? ప్రసిద్ధ హాస్య రచయిత శ్రీ యర్రంశెట్టి శాయిగారు మన వాహిని పాఠకులకోసం కామెడీ కథ అందించారు. ఇంకా ఎన్నో విలువైన రచనలు, సమాచారం ఈ మే నెల వాహిని లో పొందుపరిచాము. మిమ్మల్ని అందరినీ వాహిని మాసపత్రిక పుస్తక పఠనంలో నిమగ్నులను చేస్తుందని భావిస్తూ సమయాన్ని మీకు వదిలిపెడుతున్నాను.

ఇట్లు
మీ శ్రేయోభిలాషి,
విజయమాధవి గొల్లపూడి
0438293687
vahini@sydneytelugu.org

### ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: గోపాల్ గట్టిగంటి
0433 333 585


సెక్రెటరీ: సతీష్ వరదరాజులు
0408 469 758


ట్రేసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666


కమిటీ మెంబర్: మూర్తి ఒలేటి
0402 137 475


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: కేశవ ప్రతి
0433 176 082

### సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారథి మోటమఱ్ఱి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ పెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

### UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు పెన్నలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the April edition of the Secretary's Report.

**25th Year STA Ugadi Celebrations**

Greetings and a huge thank you to the entire Telugu Community who made the 25th anniversary Ugadi celebrations on 7th of April 2018 a grand success. The event started at around 2pm and concluded at around 10:45pm as per schedule, the venue was fully packed with a record number of people more than 2500. On behalf of STA EC, we thank STA founding members, past committees, current STA office bearers, all STA subcommittees, other Telugu community organisations, sponsors, volunteers, local talent, overseas guests and everyone involved in making this event very successful and memorable.

The venue was equipped with 3000+ seating capacity, at one point venue was very full with colourful traditional Indian costumes. Our front row was filled with local and overseas guests. Local guests included NSW Minister for Multiculturalism and Minister for disability services, Hon Raymond C Williams; former federal minister and current Hornsby Mayor, Hon. Philip Ruddock; NSW MPs, Hon Geoff Lee, Hon Jodi McKay and others. Overseas chief guests included Sri Nandamuri Balakrishna garu and Sri Meegada Ramalinga Swamy garu.

The back stage was managed by Vanitha Mandali Volunteers headed by Shobha Vennelaganti garu. Managers of ceremony (MCs) for the event were well known Tolly wood anchor Jhansi garu, TV9 reporter Deepti garu, Madhulika garu and some of our Vanitha mandali volunteers. The event started with lighting of the lamp, prayer song and followed by local and overseas performances. This time there were record number 30+ local and overseas mesmerising performances were performed on the stage. All local and overseas performances were very commendable, received appreciation and applauses from the audience. Our sincere thanks to all local participants, our Telugu Badi students, their teachers, choreographers, trainers and parents and all others involved.

Whilst everyone thought our chief overseas guest Sri Balakrishna garu would arrive for a brief speech and convey wishes, he stunned us with continuous entertainment for well over an hour. His performance included skits, dialogues, songs and dancing along with overseas singers Simha, Yamini. Another overseas chief guest Sri Meegada Ramalinga Swamy garu delivered a talk about Ugadi and on our language Telugu and sang many Telugu Padyalu and geyalu. Overseas singers Simha and Yamini entertained all with their melodious songs. Tollywood Actress Archana entertained audience with her talented dances. Our well known Kothagoodem Kuchipudi Natya Brundam Mrs Sita Prasad and her team performed mesmerising performances. On behalf of everyone, we thank all of our overseas guests.






Our STA president Sreenivas Rao garu speech was well received by everyone; STA EC honoured all overseas guests with shawls, mementos and flower bouquets. EC also honoured all local artists with mementos.

Delicious dinner was provided by Swagath and Paradise Biriyani restaurants. We sincerely thank Surendar and Vinay for their continuous support over the years.

We would like to take this opportunity once again and thank all of our sponsors for their generous support as it would be impossible to organise this event without them. Last but not least, we thank all of our volunteers who have been wonderful in offering every kind of support whenever needed.

**Ugadi at NSW Parliament House**

As you all know, we've celebrated Ugadi at NSW Parliament House for the first time on 10$^{th}$ of April 2018 from 6pm to 8pm. Our STA EC is so fortunate to have this opportunity. On behalf of EC we thank Strathfield MP Jodi McKay, Sravya Abbineni and Aruna Chandrala garu for helping us to book the venue and coordinate the event.

Invitations to this event were strictly by RSVPs and we have received around 105 individual registrations and 10+ VIP registrations. The hall was full by 6:15pm and the event started with lighting of the lamp with Veda mantralu by our own Purohit Rishikesh Battar garu along with STA EC, chief guests and VIPs followed by prayer song by overseas singer Kum. Yamini and kuchipudi dance by Kambhammettu sisters Sailaja and Shobhana.  Aruna Chandala garu kindly took upon MC duties and successfully coordinated the event.

Our overseas chief guest Meegada Ramalinga Swamy garu delivered a speech about Ugadi. Aruna garu translated into English for the benefit of English Speaking guests. Our local VIPs include Hon. Ray C William, opposition leader Luke Foley, Hon Jodi Mackay, Hon Geoff Lee, Hon Hugh McDermott, Hon Julia Finn, Hon Stephen Bali, Hon Jihad Dib, Dr Harinath and GOI CG Valnal Vawna. Along with these VIPs, many local Telugu Associations and organisation representatives attended the event.

All VIPs praised STA and Telugu people for our contribution to NSW and Australia. NSW opposition leader Hon Luke Foley presented STA with a certificate appreciating 25 years of service to the Telugu community on behalf of NSW Labour Party. STA honoured all VIPs with a Shawl, memento and a copy of 25th year souvenir.

STA president praised our STA founding members, past committees, present EC, all sub-committees and all other Telugu Associations and Organisations in Sydney for their continued service and support to wider Telugu community. President Sreenivasa Rao Kuchi and EC honoured all presented STA founding members, sub-committee heads, local guests, volunteers with STA mementos.

The event concluded with light snacks and refreshments at around 8pm.

**Upcoming Events**

**Telugu Seniors event:**

Date: 19/05/2018, Time: 4:00pm – 9:00pm,

Venue: Victoria Avenue Public School, Concord West.

**Note:** Please check with Dr Ravi Seethamraju garu for more details.

**Welcome to New Life Members April 2018**

| TITLE | FIRST_NAME | *LAST_NAME* |
|---|---|---|
| Mrs | Parvathi | Alamelu |

Best Regards,

Sateesh Babu Varada Raju

Secretary, Sydney Telugu Association Inc.

## శ్రీసాయి లీలామృతధార

అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్



సాయిదర్బార్, హైదరాబాద్ వారి సౌజన్యంతో ఈ నెలనుండి సాయిబానిస శ్రీరావాడ గోపాలరావుగారికి బాబా వారు ప్రసాదించిన అనుభవాల మాలిక. సర్వ హక్కులు సాయిదర్బార్, హైదరాబాద్ వారివి.

శ్రీ రావాడ గోపాలరావుగారు బాబా వారి అనుగ్రహంతో 1989 లో సాయి భక్తునిగా మారారు.

శ్రీ రావాడ వెంకటరావు, రావాడరమణమ్మ పుణ్యదంపతులకు 24, ఏప్రిల్,1946 లో ఆయన జన్మించారు. ఒక రోజున ఆయన

ధ్యానంలో ఉండగా, బాబా వారుఆయనకి "సాయిబానిస" అని పేరుపెట్టారు. అంటే దాని అర్థం "బాధ్యతలు నిర్వర్తించే సన్యాసి"

బాబావారి సూచనల ప్రకారం ఆయన 25.12.1998 నుంచి సాయి తత్వాన్ని చాలా చురుకుగా విస్తృతంగా యింటర్నెట్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. saidarbar.org ఆయన ఫౌండర్ మెంబరు. భారత ప్రభుత్వంలో సైంటిఫిక్ ఆఫీసరుగా పని చేస్తూ తన

54 వఏట స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసి సాయి సేవకి, సాయి భక్తులకి అంకితమయ్యారు. బాబా ఆయనకి తమ అనుగ్రహాన్ని అందచేశారు. ఆయనకి స్వప్నాలలో ఏ సందేశాలిచ్చినప్పటికీ వాటిని వర్గీకరించి సాయి తత్వంగా అందించారు. దర్బార్ ద్వారా ఆయన ఇచ్చిన సాయి సందేశాలు యెంతో ప్రజాదరణ పొందాయి.

సాయి బానిస గోపాలరావు రావాడగారు ఆధ్యాత్మికోపన్యాసాలు ఈ క్రింద వివరించిన విషయాలమీద ఆంగ్లములోను, తెలుగులోను ఇచ్చారు.

1. స్వప్నంలో సాయి - శాస్త్రీయతకు దగ్గరగా
2. భాగవతంలో సాయి
3. రామాయణంలో సాయి
4. సాయి సంపూర్ణ దత్తవతారం
5. సాయి తత్వం
6. జీవితం మీద సాయి దృక్పధం

7. దంపతులకి సాయి సలహాలు

8. సాయిబానిస వారి స్వప్నాలలో సాయి

9. సాయితో సాయిబానిస వారి అనుభవాలు

10. తన భక్తుల జీవితాలలో సాయి

11. సాయి చెప్పిన మాటల అంతరార్ధాలు

12. సాయి, మరియు పూర్వకాలపు సత్పురుషులు

13. భగవంతుడు సత్యం - సాయి సత్యం

14. నా సమాధినుండి నా ఎముకలు మాట్లాడతాయి - బాబా

సాయిబానిస వారి ముఖ్యోద్దేశ్యం

"షిరిడీ సాయి భక్తుల హృదయంలోనే సాయి ఉన్నారని వారికి తెలియచేసి వారికి సహాయం చేయడం".

షిర్డీ సాయితో సాయిబానిస అనుభవాలు -- 1

1989 ముందువరకు నాకు శ్రీ షిరిడీ సాయిబాబా గురించి తెలియదు.1989, జనవరిలో ఒకరు నాకు శ్రీ సాయిబాబా ఫోటోనిచ్చారు .ఆ ఫోటోని చూసినప్పుడెల్లా సాయి నావైపు నవ్వుతూ ఉన్నట్లుగా నాకు అనిపించేది. నిజంగా అది అయస్కాంతంలా నన్ను ఆకర్షించేది. నాకు తప్పకుండా షిరిడి దర్శించాలనిపించింది .1989 జులై నెలలో మా పొరుగింటాయన శ్రీ భోస్లే గారు తనతోకూడా షిరిడీకి రమ్మని నన్ను ఆహ్వానించారు. నేను షిరిడీ వెళ్ళాను అదే నా జీవితంలో మలుపు. 07.06.1990 నుంచీ నేను ప్రతీరోజు శ్రీ పత్తి నారాయణరావు గారు వ్రాసిన "సాయి సచ్చరిత్ర" ను చదవడం ప్రారంభించాను, అప్పటినుంచీ నా జీవిత విధానం పూర్తిగా మారిపోయింది.1989 కి ముందు నేను ఒక ఒక గమ్యము లేని మనిషిగా ఉన్నాను.

"శ్రీసాయి సత్ చరిత్ర" చదివిన మొదటి రోజునేనా సంసార జీవితంలో నా బాధ్యత, గౌరవప్రదమైన జీవితం గురించి తెలిసింది. 11.04.1991 న సాయి సచ్చరిత్రలో 21 వ అధ్యాయంచదువుతున్నాను, 175 పేజీలోని ఈ క్రింది వాక్యాలు నన్నాకర్షించాయి, "నువ్వీ పుస్తకాన్ని తప్పక చదవాలి, అలా చేస్తే కనక నీకోరికలు నెరవేరతాయి, నీ విధులు నిర్వర్తించడానికి నువ్వు ఉత్తరంవైపుకు వెళ్ళినప్పుడు నీ అదృష్టముచేత ఒక సాధువునుకలుసుకుంటావు, అప్పుడాయన నీకు భవిష్యత్తుకు దారి చూపిస్తారు, నీ మనస్సుకు ప్రశాంతతనిస్తారు1991, మార్చ్ లో,ఆఫీసు పనిమీద కొంతమంది ఆఫీసర్లని స్వీడన్ మరియు దక్షిణ కొరియాకి పంపుతారనే మాట ఆఫీసులో వచ్చింది.

11.04.1991 ఉదయం 7.30, నాకు విదేశాలకు వెళ్ళే అవకాశం ఇమ్మని బాబాని ప్రార్ధించాను.11.04.1991 న నేను ఆఫీసుకు వెళ్ళేటప్పటికి, పాస్ పోర్ట్స్ పేపర్స్ మీద నన్ను సంతకాలు చేయమన్నారు. ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గారు మరొకరితో మరియు దక్షిణ కొరియ వెళ్ళడానికి నా పేరుకూడా రెకమెండ్ చేశారని ఆరోజు తెలిసింది.

Passport పేపర్స్ మీద నేను సంతకం చేసినప్పుడు నాకుచాలా సంతోషం వేసింది, శ్రీ షిరిడీ సాయినాథుని చరణ కమలాల మీద శిరసు వంచి నా "ప్రణామాలు" సమర్పించుకున్నాను.01.05.1991 న officialpassport, వీసా నా చేతికి వచ్చాయి. నేను నా తో

టి ఆఫీసరు కలసి 05.05.1991 నహైదరాబాదునుంచి దక్షిణకొరియా కు బయలుదేరాము. 06.05.1991 న తెల్లవారుజామున
ఒంటి గంటకు, బొంబాయి అంతర్జాతీయ విమానాశ్రయంలో నా సెక్యూరిటీ చెక్ పూర్తయింది,స్విస్ ఎయిర్ వారి విమానంలోకి ఎక్క
డానికి నేను నిరీక్షిస్తున్నాను (ఫ్లైట్ జ్యూరిచ్బొంబాయిహాంగ్ కాంగ్సియోల్). విమానంలోకిఎక్కేముందు బాబాని ప్రార్థించుకోవాలని
పించింది. ఎయిర్ పోర్ట్ లో డ్యూటీ ఫ్రీ షాపులన్నిటి పక్కనుంచి వెడుతూ ఉండగా ఒకషాపులో సాయిబాబా పటం కనపడేటప్పటికి
నాకు సంతోషం కలిగింది.

అప్పుడు సమయం తెల్లవారుజాము 1.10 అయింది,విమానం 1.20 కి బయలుదేరుతుంది. నేను ఆ పటంముందు రెండు నిమి
షాలు నిలబడి ప్రార్థించుకుని విమానంలోకి యెక్కాను. సమయం 1.20 అయింది, విమానం రన్ వే మీద కదులుతోంది.1.30 కి వి
మానం గాలిలోకి లేచింది. ఇంటర్నేషనల్ ఫ్లైట్ లోవిదేశానికి ప్రయాణం చేయడం అది నా మొదటి అనుభవం, నా గుండె వేగంగా కొ
ట్టుకుంటోంది. నేను 10 నిమిషాలు కళ్ళుమూసుకుని ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి' అని సాయి నామం జపించుకోవ
డం మొదలెట్టాను. పైలట్ సీట్ బెల్ట్స్ తీసిరిలాక్స్ గా కూర్చోమని అనౌన్స్ చేశాక నాకు ఆనందం వేసింది. అప్పుడు విమానం 40,
000 అడుగుల యెత్తులో గంటకు 900మైళ్ళ వేగంతో ప్రయాణిస్తోంది. విమానం టేక్ ఆఫ్ అయ్యేముందు మంచి శరీర దారుఢ్యము
గల ఒక పెద్ద మనిషి నాపక్కనకూర్చున్నాడు. యైర్ హోస్టెస్ కూల్ డ్రింక్స్ ఇస్తూండగా, నేనా పెద్దమనిషిని ఆయనెవరూ, యెక్క
డనించి వస్తున్నారనిస్నేహపూర్వకంగా అడిగాను. తన పేరు రాజ్.ఐ.మిర్పూర్ అని షిరిడీనుంచి హాంగ్ కాంగ్ వెడుతున్నట్లుగా
చెప్పాడు. నాకెంతోసంతోషం కలిగి ఆయనతో సాయిలీలల గురించి మాట్లాడటం మొదలుపెట్టాను. మేము తెల్లవారుజాము 3.00
గంటలవరకూమాట్లాడుకున్నాము. నేను సాయిబాబా కాకడ ఆరతి చదువుకోవడానికి 5.00 గంటలకు అలారం పెట్టుకుని నిద్రపో
యాను,అలారం మోగుతూండగా లేచాను. విమానం బయట ప్రకాశవంతమైన సూర్యుని వెలుతురు చూశాను. ఎయిర్ హోస్టెస్
బ్రేక్ ఫాస్టందచేస్తోంది. ఆమెని టైం ఎంతయిందని అడిగాను. స్థానిక కాలమానం ప్రకారం ఇప్పుడు ఉదయం 8 గంటలని చెప్పిం
ది. నేనుమొహం కడుగుకొని కాకడఆరతి చదువుకోవడం మొదలు పెట్టాను. నా పక్కన కూర్చున్నాయన (మిస్టర్.రాజ్.ఐ.మి
ర్పూర్)కాకడఆరతి కొంచెం పెద్దగా చదవమనీ తను కూడా వింటాననీ అన్నాడు. కాకడ ఆరతి చదవడం పూర్తి చేసి ఉదయం ఇచ్చి
నఫలహారాన్ని సాయికి నైవేద్యంగా పెట్టి, ఆ ప్రసాదాన్ని ఆ పెద్దమనిషికి కూడా ఇచ్చాను. అది సాయి ప్రసాదమే అని గ్యారంటీఏ
మిటి అని నన్ను ప్రశ్నించాడు ఆయన. ఆయన ప్రశ్నకి తప్పకుండా జవాబివ్వాలనిపించింది నాకు. నా పరిస్థితిని గురించిసాయి
ని ప్రార్థించాను. ఆ బ్రేక్ ఫాస్ట్ ప్లేట్ వైపు చూసినప్పుడు కవరుమీద సాయి అన్న అక్షరాలు కనిపించాయి. నిజానికి దానిమీదఇంగ్లీ
షులో స్విస్స్ ఎయిర్ (SWISSAIR) అని ప్రింట్ చేయబడి ఉంది. దానిమీద నా పెన్నుతో సాయి అన్న అక్షరాల కింద గీత గీసి'సా
యి' అక్షరాలను ఆ పెద్దమనిషికి చూపించాను. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సాయి పరబ్రహ్మమని ఆయనకి చెప్పాను
సాయిమీదున్న నా భావాలకి నన్నాయన అభినందించాడు. విమానంలో ఉన్న స్కై షాపునుంచి ఒక స్వీట్ పాకెట్ కొని నాకుబ
హుమతిగా ఇచ్చాడు. అప్పుడు స్థానిక కాలమానం ప్రకారం ఉదయం తొమ్మిది గంటలయింది. విమానం హాంగ్ కాంగ్ లోఆగింది.
ఇండియాకి తిరిగి వెళ్ళాక ఆయనకి ఉత్తరం రాసేందుకు నేనాయనని ఆయన విజిటింగ్ కార్డ్ యిమ్మని అడిగాను.

చిరునవ్వుతో తన విజిటింగ్ కార్డ్ ఇచ్చి ఆయన విమానం దిగి వెళ్ళిపోయాడు. హాంగ్ కాంగ్ లో కొద్ది సేపు ఆగిన తరువాత విమా
నంఆఖరికిమధ్యాహ్నం ఒంటిగంటకు సియోల్ పట్టణం చేరింది(అక్కడి స్థానిక టైము 1.00 పి.మ.) సియోల్ నుంచి నేను, నా తో
టి ఆఫీసరు పుసాన్ వెళ్ళే డొమెస్టిక్ ఫ్లైట్ లో ఎక్కాము. పుసాన్ నగర ఏర్ పోర్ట్ లో మమ్మల్నిసామీ కంపనీ అధికారులు స్వాగతం
పలికి రోడ్డు మార్గం ద్వారా చాంగ్ వన్ నగరానికి తీసుకుని వెళ్ళాడు. అప్పుడు సాయంత్రం 6.30 అయింది (అక్కడి సమయం)
నేను హోటలుకు వెళ్ళి విశ్రాంతి తీసుకున్నాను. రాత్రి 8 గంటలకి మా సామీ కంపెనీ అధికారి వచ్చి మమ్మల్ని రాత్రి భోజనానికిర
మ్మని పిలిచాడు. నేనతనితో ఒక అరగంట వేచి ఉండమని బాబాకు రాత్రి ఆరతిపూర్తి చేసుకుని వస్తానని చెప్పాను. అతను వేచి

ఉండటానికి అంగీకరించాడు. నేను సాయి బాబాకి శేజ్ ఆరతి పూర్తి చేశాను.  ఆరతి సమయంలో, చాంగ్వన్ లో కూడానువ్వున్నా వనే భావం కలిగించమని సాయిని ప్రార్థించాను.ఆరతి అయిన తరువాత సామీ కంపెనీ అధికారి హోటలు రూము బాల్కనీలోకి తీసుకుని వెళ్ళి దీపాల కాంతిలో చాంగ్ వన్ సిటీనిచూపించడం మొదలుపెట్టాడు. దగ్గలో ఉన్న మరొక హోటలు మీద సాయి (SAI) అని పెద్ద నియాన్ అక్షరాలను చూసి ఆశ్చర్యపోయాను.

నేను ఆ నియాన్ సాయి అక్షరాల   గురించి అడిగాను.  అతను సాయి గురించి ఏమీ చెప్పలేకపోయాడు, కానీ నన్ను ఆ ప్రదేశానికితీసుకుని వెడతానని మాటిచ్చాడు. నన్నతను హోటలు దగ్గరికి తీసుకుని వెళ్ళాడు.  నేను సాయి అన్న నియాన్ అక్షరాలనుస్పష్టంగా చూడగలిగాను, కాని మిగతా అక్షారాలు మెరవటల్లేదు. నేను నియాన్ అక్షరాల దగ్గిరగా వెళ్ళి చూసేటప్పటికి అది సలూన్(SALOON). నేను నా హోస్ట్ ని సలూన్ అంటే అర్థమేమిటని అడిగాను. అతను సలూన్ అంటే బార్ అని చెప్పి అక్కడ విశ్రాంతిగాకూర్చుని బీరు తాగవచ్చని చెప్పాడు. నా కోరికని తీర్చడానికి సాయి నియాన్ అక్షరాల రూపంలో కనిపించి, తాను ఈ భోగోళంమీదప్రతీచోటా ఉన్నానని నిరూపించాడు. సౌత్ కొరియాలో నా అధికారిక పని ముగిసిన తరువాత 21.05.1991 న నేను హైదరాబాదుకితిరిగి వచ్చాను.  హాంగ్ కాంగ్ లో ఉన్నతనికి రెండు ఉత్తరాలు వ్రాశాను, కాని అతనినుంచి నాకు సమాధానం రాలేదు.  నాకు ఏసమాధానం రాకపోయేటప్పటికి అతను సాయి అనిపించింది. అతనిచ్చిన విజిటింగ్ కార్డ్ చూశాను దానిమీద చిన్న సైజు గ్లోబ్ ఎంబ్లం చూశాను. ఈ విశ్వంలో సాయి ప్రతీచోటా ఉన్నాడనిపించింది.

❖❖❖❖❖

## పాఠకుల స్పందన

ధన్యవాదాలు విజయా గొల్లపూడి. పత్రిక చూశాను. చాలా బాగుంది. మీ పత్రిక కార్యవర్గం అందరికీ నా శుభాకాంక్షలు.

శ్రీమతి తమిరిశ జానకి

❖❖❖❖❖




❖❖❖❖❖





ఓం శ్రీమహాగణపతి

గురుఃబ్రహ్మా గురువిష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీగురవే నమః ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం ॥

ఆదిత్యాయచ, సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# మెడికల్ ఆస్ట్రాలజి (వైద్య జ్యోతిష్యం)

(గత సంచిక తరువాయి)

క్రిందటి సంచికలో మేషలగ్నము మేషరాశి వారికి జీవితంలో వచ్చు వ్యాధులను గురించి వ్రాసాను. ఈ సంచికలో వృషభలగ్నము / వృషభరాశి, మిథున లగ్నము / మిథున రాశి మరియు కర్కాటక రాశి / కర్కాటక లగ్నము వార్లకు జీవితంలో వచ్చు వ్యాధులు మరియు రవి, చంద్ర, కుజ, బుధ – ఈ నాలుగు గ్రహములు ఇచ్చు వ్యాధులు, ఇంకను రవి, చంద్ర, కుజ – ఈ మూడు గ్రహములకు శాంతివిధానం తెలుపుచున్నాను. ముఖ్యముగా ఆయా లగ్న / రాశి అధిపతులు ఇచ్చు వ్యాధులను దృష్టిలో పెట్టుకోవలెను. ఏఏ లగ్న / రాశి వార్లకు ఏ గ్రహం అధిపతియో ఈ క్రింద Table చూడగలరు.

| **లగ్నం / రాశి** | | **భావము** | **లగ్నం / రాశి అధిపతి** |
|---|---|---|---|
| 1) మేషం | – | ప్రథమ | కుజుడు |
| 2) వృషభం | – | ద్వితీయ | శుక్రుడు |
| 3) మిథునం | – | తృతీయం | బుధుడు |
| 4) కర్కాటకం | – | చతుర్థం | చంద్రుడు |
| 5) సింహం | – | పంచమ | రవి |
| 6) కన్య | – | షష్ఠి | బుధుడు |
| 7) తులా | – | సప్తమ | శుక్రుడు |
| 8) వృశ్చికం | – | అష్టమ | కుజుడు |
| 9) ధనుస్సు | – | నవమ | గురుడు |
| 10) మకరం | – | దశమ | శని |
| 11) కుంభం | – | ఏకాదశ | శని |
| 12) మీనం | – | ద్వాదశ | గురుడు |

**వృషభరాశి / వృషభ లగ్నం** (రెండవ భావం) అధిపతి – శుక్రుడు :

కంఠం, లోపలికుత్తుక, ముఖం (కుడికన్ను), ముక్కు, నాలుక, పంటి సంబంధ, చెవులు, గోళ్లు, ఎముకలు, వ్రేళ్లు, స్వరగ్రంధులు, నేత్రబాధలు, గొంతు సంబంధ అంటువ్యాధులు, మూగ మొదలగునవి etc., (ENT problems-Tonsils రాగలవు). over weight రాకుండా చూసుకోవలెను.

**వృషభం** – భూతత్త్వరాశి : చర్మరోగాలను ఉదర రోగాలను కీళ్ళనొప్పులు, ఎముకలు, ఫైల్స్ (సుఖరోగములు, స్త్రీలకు నెలసరి periods సరిగా రాకపోవుట)

**వృషభం** – స్థిరరాశి : స్థిర రాశులవారికి గుండె, గొంతు, జననేంద్రియములు తదితర కీలక స్థానాలకు సంబంధించిన, bladder, వెన్నెముక. ఈ రాశి / లగ్నములలో జన్మించినవారు Fat contents తగ్గించుకోవలెను. ఎక్కువ నూనె, నెయ్యి, వెన్న మొదలగునవి తగ్గించి తీసుకోవలెను.

**మిథున లగ్నం / మిథున రాశి** (మూడవ భావము అధిపతి బుధుడు)

మెడ, గొంతు, కాలర్‌బోన్స్, చేతులు, ఊపిరితిత్తుల, చెవుల సంబంధ, శరీరము ఎదుగుదల, భుజాలు, నరాలు, చర్మగ్రంధులు, ఆస్తమా, ఊపిరి రోగములు, అంటువ్యాధులు. రక్తహీనత.

**మిథునం :** వాయుతత్త్వరాశి – శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అంటురోగములు, నరాల బలహీనత, కిడ్నీ సంబంధ మరియు రక్తము.

**మిథునం :** ద్వి స్వభావరాశి – ఈ రాశివారలకు ఊపిరితిత్తులు నరాలు, కరచరణాది అవయవాలకు సంబంధ, Liver, Feet, bowels, etc.,....

ఈ రాశి, లగ్నములలో జన్మించినవారు cool items తీసుకొనరాదు (cooldrink, ice cream etc.). అంటువ్యాధులకు దూరంగా వుండవలెను. నరాల బలహీనత (పక్షవాతం) రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవలెను. చేతుల ఎముకలు ప్రమాదవశాత్తు విరిగే అవకాశములున్నవి. ప్రయాణములలో తగు జగ్రత్త తీసుకోవలెను.

**కర్కాటక లగ్నం / కర్కాటక రాశి (నాల్గవ భావము)**

అధిపతి చంద్రుడు – అవయవములు – రోగములు స్తనాలు, జీర్ణకోశం, పాంక్రియాస్, గర్భకోశం రొమ్ములు, B.P. (రక్తపోటు), అజీర్ణము, గ్యాస్‌ట్రబుల్, ఊపిరితిత్తుల సంబంధ, గుండె, రక్తము.

**కర్కాటక లగ్నం – కర్కాటక రాశి** లో పుట్టినవారికి జలతత్త్వ సంబంధ రోగములు వచ్చును. స్త్రీల ఋతువ్యాధులు, మూత్రరోగములు, సుఖరోగములు, కఫ వ్యాధులు.

**కర్కాటక లగ్నం / కర్కాటక రాశి – చరరాశి :** తల కడుపు, మూత్రపిండం, nees తదితర అవయవములకు సంబంధ (functional Disorders) ఈ లగ్నంలో పుట్టినవారు mental గా ఆలోచించరాదు. ఏదైనా తిన్న తర్వాత free గా జీర్ణం అయ్యేటట్లు ఎక్కువ నీరు త్రాగవలెను. cold items కి దూరంగా ఉండవలెను. సాధారణంగా ఈ లగ్నజాతకులకు మనస్సు మీద ప్రభావం ఎక్కువగా ఉంటుంది. గృహవిషయముల మీద ఎక్కువగా ఆలోచిస్తారు. వాటికి అధిక ప్రాధాన్యతలిస్తారు.

## గ్రహము – ఇచ్చు రోగములు

ఏ గ్రహమైనను జన్మ జాతకములో దోషప్రదుడైనపుడు (లగ్నాత్ 6,8,12 అశుభస్థానములలో ఉండుట లేదా ఆస్థానాధిపతులతో కలియుట వల్ల అనారోగ్య చెడుఫలితములు ఇచ్చును.

**1. రవి (ఆరోగ్యకారకుడు) :** ఉష్ణ జ్వరములు, గుండెజబ్బులు, కంటిరోగములు, వడదెబ్బ, శిరోవేధన, చర్మవ్యాధులు, కళ్ళు తిరుగుట, ఉదరరోగములు, నడుంనొప్పి, వెన్నెముక సంబంధిత వ్యాదులు శరీరంలో శక్తిహీనత. అగ్నిప్రమాదము, మనస్తాపము, పితృచింత.

**2. చంద్రుడు (మనః కారకుడు) :** కఫ శ్లేష్మము, అతిసారము (విరోచనములు), వ్రణములు, మలేరియా, అగ్నిమాంద్యము, కామెర్లు, రక్తదోషములు, ఋతుదోషములు, గర్భరోగములు, హిస్టీరియా పిచ్చి, కీళ్ళ మధ్య ఉండు ద్రవం తగ్గిపోవుట, జీర్ణకోశ వ్యాధులు కంటి రోగములు, దగ్గు ఉదర వ్యాధులు, ఆస్తమా, నిద్రపట్టకపోవుట, రాచకురుపు (కాన్సర్), జాండీస్ జలగండం, శరీర అవయవములకు నీరుపట్టుట, మూత్రదోషం, అరుచి, జలుబు, అంటురోగములు.

**3. కుజుడు (ప్రమాద కారకుడు) :** జ్వరములు, చర్మరోగములు, అతిదాహము, కుష్ఠరోగం, ఆయుధాల వలన గాయములు, ఎముకలలోని మజ్జ, ఊపిరితిత్తుల రోగములు, గొంతు, ముక్కురోగములు, శస్త్రచికిత్స (ఆపరేషన్), దంతరోగములు, చెవిరోగములు, హిమోగ్లోబిన్ శాతం తగ్గుట, కలరా, ఎత్తు ప్రదేశముల నుండి క్రిందపడుట, అగ్ని, విద్యుత్, వాహన ప్రమాదాలు, రక్తస్రావం, కండరాల వ్యాధులు, ఎముకలు విరుగుట, కురుపులు, బి.పి., స్త్రీ రోగములు గాయములు మొదలగునవి.

**4. బుధుడు :** చర్మరోగములు, శిరోవ్యాధులు, కంఠస్వర వ్యాధులు, వాత, పిత్త, కఫములు, ముక్కు సంబంధ రోగములు, తల తిరుగుట, ఊపిరితిత్తులు, వెన్నుపాము సంబంధ రోగములు, పక్షవాతం, నరాల బలహీనత, ఎలర్జీ, హెర్నియా, నాలుక పూయుట, నోటికి సంబంధించిన వ్యాధులు, మూర్ఛవంటి మానసిక వ్యాధులు, నపుంసకత్వం, చేతుల, భుజాల సంబంధ వ్యాధులు, జీర్ణకోశ సంబంధ వ్యాధులు.

ఈ పై 4 గ్రహములు జాతకచక్రంలో దోషప్రదులై చెడు ఫలితములు ఇచ్చుచున్న, ఈ క్రింది శాంతివిధానం 100% భక్తి, శ్రద్ధలతో ఆచరించవలెను. చెడుఫలితములు 85% తగ్గి శుభఫలితములు జాగృతమగును.

## గ్రహము – శాంతి విధానము (కేసు తీవ్రతను బట్టి చేసుకోవలెను)

**1) రవి – శాంతి విధానము :** సూర్యోదయమునకు ముందు నిద్రలేవవలెను. ఉదయం 5 గం॥లకే నిద్ర లేవవలెను. సూర్యుడు ఉదయించిన తర్వాత బెడ్ మీద ఉన్నట్లయితే గ్రహములు అనుకూలించవు, ఈ విషయం బాగా గుర్తుపెట్టుకోవలెను. రవికి 6000 జపం, దానిలో 10% తర్పణం, తర్పణంలో 10% మందికి అన్నదానం, ప్రతిరోజు సూర్యునకు నమస్కారం చేయవలెను. సూర్యాష్టక పారాయణం, ఆదిత్య హృదయం స్తోత్ర పారాయణం. రవికి ఆదివారం ప్రీతికరమైన రోజు, మరియు సప్తమి తిథి, మాఘమాసం, రథసప్తమి అత్యంతప్రీతికరములు.

అదివారం రోజున బాగుచేసిన గోధుమలు $1^1/_4$ కే.జి. బ్రాహ్మణునకు సంకల్ప పూర్వకంగా దానం ఇవ్వవలెను. లేదా గోధుమలు ఆడించి పిండిని ఆవుకు నీళ్ళు కలిపి త్రాగించవలెను. ఆదివారంనాడు ప్రత్యేకించి తలంటుస్నానం (అభ్యంగనం), హెయిర్ కటింగ్ చేయకూడదు, మాంసం తినుట, ఆపివేయవలెను. మద్యం, స్త్రీ సంగమం పనికిరాదు. ఆదివారం రోజున గోధుమరంగు గల వస్త్రములను సంకల్పపూర్వకంగా దానము చేయవలెను. నిత్యం నవగ్రహస్తోత్ర పారాయణం చేయవలెను. ఆదివారం రోజున అన్నదానం కనీసం 5 లేదా 10 మందికి **(బీదలకు మాత్రమే)** చేయవలెను.

**2) చంద్రుడు – శాంతి విధానము :** సోమవారం చంద్రునకు ఇష్టమైనరోజు. ఆ రోజు గౌరీపూజ, లలితాసహస్రనామ పారాయణం, సముద్రస్నానం, దుర్గాదేవి దర్శనం, ఉమామహేశ్వర దర్శనం చేయవలెను. సోమవారం రోజున చంద్ర జపం 10,000, 10% తర్పణం, తర్పణంలో 10% కి అన్నదానం. సోమవారం రోజున బాగుచేసిన తెల్లటి బియ్యం $1^1/_4$ కే.జి. లేదా తెల్లటి వస్త్రములు బ్రాహ్మణునకు సంకల్ప పూర్వకంగా దానం చేయవలెను. చంద్ర గ్రహం దోషప్రదుడైనప్పుడు సోమవారం తల్లిని సేవించుట చేసినచో శుభ ఫలితములు వచ్చును. ప్రతినిత్యం నవగ్రహ స్తోత్ర పారాయణం 100% చేయవలెను.

సోమవారం రోజున తెల్లటి బియ్యం గోమాతకు తినిపించవలెను. $1^1/_4$ కే.జి తగ్గకుండా, బెల్లం 400 గ్రాములు కలపవలెను. బీదలకు అన్నదానం నెలకు ఒకసారి, కనీసం 5 లేదా 10 మందికి.

**కుజుడు – శాంతి విధానము :**

మంగళవారం రోజున శ్రీసుబ్రహ్మణేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, అదే రోజు ఎర్రకందులు $1^1/_4$ కే.జి. + 400 గ్రాముల బెల్లం బ్రాహ్మణునకు సంకల్ప పూర్వకంగా దానం ఇవ్వవలెను (దక్షిణతోసహా). ఆది, మంగళవారములలో కృత్తిక, మృగశిర, చిత్త, ధనిష్ట నక్షత్రాల రోజున శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, కృష్ణ అంగారక చతుర్ధశి రోజున అనగా కృష్ణ పక్షంలో చతుర్దశి + మంగళవారం కలిసినరోజు (సంవత్సరములో ఒకటి రెండుసార్లు వచ్చును) కూడా అభిషేకం చేయించవచ్చును. మంగళవారం రోజున నానబెట్టిన ఎర్రకందులు $1^1/_4$ కే.జి. + బెల్లం 400 గ్రాములు గోవుకు పెట్టవలెను.

మంగళవారం రోజున సింధూర ఆంజనేయస్వామికి తమలపాకులతో పూజ, ప్రదక్షిణ నమస్కారములు చేయవలెను. మంగళవారం రోజున శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొనుట, మంగళవారం రోజున గోవుకు బెల్లం పెట్టుట, మంగళవారం రోజున శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి అష్టకము పారాయణం చేయవలెను. మంగళవారం రోజున శ్రీనాగేంద్రస్వామికి ఆవుపాలతో అభిషేకం లేదా పుట్టలో పోయుట గాని 7 మంగళవారములు చేయవలెను. శాంతి విధానము చేసేటపుడు పైన ఇచ్చిన వాటిలో మీకు అనుకూలంగా సెలక్టు చేసుకొని చేయవలెను.

వచ్చే సంచికలో మిగిలిన గ్రహాలకు సంబంధించిన వివరములు తెలుపగోరతాను.

**ఓం తత్సత్ సర్వేజనా సుఖినోభవంతు**

ఈ పై విషయములు వ్రాయుటకు నాకు అవకాశం యిచ్చిన తెలుగు అసోసియేషన్ అకాడమీ (సిడ్నీ) (ఆస్ట్రేలియా) వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



**రచయిత :**
పి.వి.యల్.కె.ప్రసాద్,
జ్యోతిష్యరత్న,
అయోధ్యానగర్ - 20-3/1-34,
గాంధీనగర్ (పి.ఓ.)
విజయవాడ - 520003
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము,
ఇండియా.

Email : prasadastrologer.pp43@gmail.com
Cell: No. +61 9000909146

విజయవాడ,
12/04/2018

# జగద్గురువులు

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకానాం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

- శ్రీ మధు మద్దాలి, సిడ్నీ

శంకరులు ఈశ్వరస్వరూపం అయినను సామాన్య మానవుడి లాగా ప్రవర్తించుచు తల్లిదండ్రులకు ఆనందాన్ని అందించెను. పెద్దలు ఈ బాలుని తలపై చంద్రరేఖ నొసటన మూడవ కన్ను శరీరము స్ఫటికము వలె తెల్లని కాంతులను గమనించి సాక్షాత్తు శంకరుడు అని నిశ్చయించిరి. శంకరుడు చిన్నతనము నుండి ఎన్నో విద్యలను అభ్యసిస్తూ కావ్యములు పురాణములు ఇతిహాసములు అన్నిటినీ నేర్చుకునెను. ఈశ్వర ఆదేశం ప్రకారముగా దేవతలు వేద శాస్త్రములు చదివిన సజ్జన పండితుల వంశములలో అవతరించిరి. పుట్టినది మొదలు వేదములు ఉపదేశించిన ప్రకారముగా కర్మలను ఆచరిస్తూ పవిత్ర జీవనం గడుపుతున్నారు. దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతు ఉన్న శంకరుని చూచి తండ్రి అయిన శివగురువు ఉపనయన సంస్కారము సంకల్పించెను. తానొకటి తలిస్తే దైవమొకటి తలిచినట్టు గా శివగురువు కర్మ వశమున నూరేళ్లు నిండి పరమపదించెను. జ్ఞాతుల ద్వారా భర్తకు దహనక్రియలు చేయించి శాస్త్రములు చెప్పిన విధముగా కర్మలను ఆచరించి సంవత్సర కాలము తర్వాత ఒక సుముహూర్తాన బంధువులని ఆహ్వానించి జ్ఞాతులచే శంకరునికి అయిదవ ఏట ఉపనయనమును గావించెను.

ఒక వేదము నేర్చుకొనుటకు పన్నెండేళ్లు పట్టును కాని శంకరులు అట్టి నాలుగు వేదములను స్వల్ప కాలములోనే సాంగోపాంగముగ అధ్యయనం చేశారు. తేజోరాశి అయిన శంకరుడు తన కుశాగ్రబుద్ధి చేత తన గురువు ముఖము నుండి వాక్యము బయలుదేరుట యే తడవుగా ఆ వాక్యమును పూర్తిగా గ్రహించడమే కాక దాని అర్థము కూడా క్షణములో తెలుసుకునేవాడు. బాల శంకరుడు తర్కవిద్య అనబడే గౌతముని న్యాయ శాస్త్రము, కణాదుని వైశేషిక దర్శనము, పతంజలి మహర్షి యొక్క యోగ దర్శనము సునాయాసంగా నేర్చుకొనెను. ఆర్యాంబ ప్రతిదినము అమ్మ వారి కోవెలకి వెళ్లి అర్చించి వచ్చేది. అనారోగ్య కారణంగా బాల శంకరుని ఒకనాడు అమ్మవారికి నివేదన చెయ్యమని పంపింది. పాలు తీసుకు వెళ్లి అమ్మవారి కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు. బాల శంకరుని భక్తికి ముగ్ధురాలై అమ్మవారు సాక్షాత్కరించి క్షీర నివేదనను స్వీకరించి, "ఇంటికి వెళ్లు" మనెను. అప్పుడు శంకరుడు "నీకు నివేదన చేసిన క్షీరాన్ని మా అమ్మ నాకు ప్రసాదంగా ఇచ్చేది, మరిప్పుడు నీవే పూర్తిగా నివేదనను స్వీకరించేసావు మరి నాకు ఏది?" అని అమాయకంగా బాల శంకరుడు అమ్మవారిని ప్రశ్నించాడు. బాల శంకరుడి మాటలకు ఆనందిస్తూ అమ్మవారు క్షీరాన్ని మళ్ళీ ప్రసాదించింది.

**సౌందర్యలహరి 75వ శ్లోకం:**

తవ స్తన్యం మన్యే ధరణిధరకన్యే హృదయతః

పయఃపారావారః పరివహతి సారస్వతమివ ।

దయావత్యా దత్తం ద్రవిడశిశురాస్వాద్య తవ యత్

కవీనాం ప్రౌఢానామజని కమనీయః కవయితా||

భాగవతంలో బాలకృష్ణుని లీలలు చూసి ఎంత పరవశించి పోతాము అలాగే శంకరుడి లీలలు తెలుసుకోవాలంటే సాక్షాత్తు ఆ కాలడి బాలశంకరుని చరిత్రను పారాయణం చేయాల్సిందే.

ఒకనాడు గురుకులమున నివసించుచున్న శంకరుడు భిక్షకై ఒక పేద బ్రాహ్మణుని ఇంటికి వెళ్ళెను ఆ విప్రుని ధర్మపత్ని శంకరునితో దీనముగా ఇట్లు పలికెను, “నీవంటి మహాత్ములకు పరిచర్యలు చేసి సంతృప్తి పరిచిన వారు కదా ధన్యాత్ములు, వారికి సకల సౌభాగ్యములు కలుగును”, అనుచు ప్రేమతో ఒక ఉసిరిక పండును ఇచ్చెను. ఆ ఇల్లాలి ధర్మ నిరతికి ప్రేమతో అర్పించిన ముసిరిక పండుకి సాక్షాత్తు శివుడు (బాల శంకరుడు) నిండు మనస్సుతో అనుగ్రహించి, శ్రీరంగధామేశ్వరీ అయిన శ్రీమహాలక్ష్మిని స్తుతించెను.

అఙ్గం హరేః పులకభూషణ మాశ్రయంతీ, భృంగాగనేవ ముకుళాభరణం తమాలం

అంగీకృతాఖిల విభూతి రపాంగలీలా, మాంగల్యదాస్తు మమ మంగళదేవతాయాః



(కనకధారా స్తోత్రం)

శంకర స్తోత్రానికి ప్రసన్నురాలైన ఆ శ్రీమహాలక్ష్మి, “వత్సా! శంకర! నీ హృదయము తెలుసుకుంటిని, ఈ పేదవారు పూర్వ జన్మ యందు పుణ్యము చెయ్యలేదు, మరి వీరిని ఎట్లు ధనవంతులు చెయ్యవలెను” అని ప్రశ్నించెను. లోకమాత పలుకులు విన్న శంకరుడు, “తల్లీ! నాకిప్పుడే ఉసిరిక దానము చేసెను, ఆ దాన ఫలితం ప్రసాదింపుము” అని ప్రార్థించెను. శంకరుని పలుకులకు సంతసించిన లోకమాత బంగారు ఉసిరికలు కురిపించెను. శిథిలమైన వైదిక మార్గమును రక్షించి భక్తుల కోర్కెలను తీర్చే శంకరుడు భూలోక పారిజాతము గా దర్శన మిచ్చుచుండెను. శంకరుని పాదపద్మములు సకల శుభములు కూర్చుచూ, భక్తులకు ఆత్మజ్ఞాన ఫలములను ఒసంగుచూ, దేహ భ్రాంతులను నశింపచేయుచూ, తాపత్రయ దుఃఖములను మటుమాయం చేసెను. కొందరు శంకరుడి దయాసముద్రుడు గా, అతని నొసటన శోభిల్లుచున్న తెల్లని మూడు భస్మ రేఖలు త్రిపాధ గంగానదిగా తలంచెను. కాని భక్తులు 3 వేదములందలి తలమానికము లైన ఉపనిషత్తులను వ్యాఖ్యానించుట వలన వ్యాపించిన అందమైన కీర్తి రేఖలుగా దర్శించిరి.

బాల శంకరుడు నిత్యం తల్లిని సేవిస్తూ సంధ్యలను ఆచరిస్తూ వేదాధ్యయనము చేస్తూ తల్లిని సంతోషపరుస్తున్నాడు. ఎప్పటిలాగానే ఆర్యాంబ పూర్ణా నది కి స్నానమాచరించవెళ్ళిన తల్లి, రావలసిన సమయమునకు ఇంటికి రాకపోవడం వలన శంకరుడు తల్లిని వెతుక్కుంటూ వెళ్లగా త్రోవలో నడవలేక అలసిపోయి కూర్చుని ఉన్న తల్లిని చూసి సపర్యలు చేసి ఇంటికి తీసుకువచ్చారు. తల్లికి నిత్యము పూర్ణా నది స్నానము చేయవలెనను కోరిక, ఆమె ఆరోగ్య పరిస్థితి అనుకూలించని వయస్సు, అని గమనించి తన భక్తి ప్రపత్తులతో ఆరాధించి పూర్ణానదిని ప్రసన్నురాలిని చేసుకొని తన ఇంటికి సమీపముగా ప్రవహించాలని కోరెను.

ఆర్యాంబ తన పుత్రుడైన శంకరుడి వివాహ విషయమై తీవ్రంగా ఆలోచిస్తూ ఉండగా అచ్చటికి అగస్త్యుడు మొదలైన మహర్షులూ వచ్చి శంకరుడు యొక్క జీవిత రహస్యం ఆమెకి తెలియపరిచి అంతర్ధానమయ్యెను. కాలడి శంకరులు కారణజన్ముడని లోక సంరక్షణార్ధం ధర్మ పరిరక్షణార్ధం అవతరించారని, వారు చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి అని బోధించారు. సాక్షాత్తు ఈశ్వరుడే తన పుత్రుడుగా జన్మించాడని తెలుసుకున్న ఆర్యాంబ ఎంతో సంతోషించి నను తన పుత్రుడు అల్పాయుష్కుడు అని తెలుసుకుని దుఖించెను. బిడ్డడు కృష్ణుడు, శంకరుడు అయినా లేక సామాన్యుడైనా తల్లి ప్రేమ ఒక్కటే కదా....

బాల శంకరుడు ఎన్నో పర్యాయాలు తల్లితో తాను సన్యాస స్వీకరణ చేయ్యాలనే కోరిక ఉన్నదని విన్నవించుకున్నాడు కానీ ఆ కన్నతల్లి ఎటువంటి సమాధానం ఇవ్వలేక చింతించింది. ఒకనాడు బాల శంకరుడు పూర్ణానదిలో స్నానం ఆచరిస్తూ ఉండగా తన కాలిని ఒక మొసలి పట్టుకుని నీటిలోకి ఈడ్చుకు పోవుచున్నది, అప్పుడు తల్లిని చూచుచు శంకరుడు, "అమ్మ నేను సన్యాసిని అయితే ఈ మొసలి నా కాలు వదిలిపెడుతుంది నీవు అనుమతిస్తే నేను సర్వసంగ పరిత్యాగి అవుతాను, సన్యాసాన్ని స్వీకరిస్తాను" అని వేడుకొన్నాడు. అంతట ఆ తల్లి సరేనని ఒప్పుకుంది పాపం ఆ తల్లికి శంకర లీల అవగతం కాలేదు. అంతట ఆ శంకరులు నీటి నుండి బయటకి వచ్చి, "అమ్మా ఇప్పుడు నేను సన్యాసిని ఇంట నుండుట ధర్మము కాదు నాకు దేశసంచారమే ధర్మము, ఆజ్ఞ ను ఒసంగుమని", తల్లిని ప్రార్థించెను.బాల శంకరుడు పరమాత్మను ధ్యానించుచు గురు చరణ సన్నిధిని బయలుదేరెను.

జయ జయ శంకర హర హర శంకర

జయ జయ శంకర హర హర శంకర

సశేషం......

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content, images and material from web purely for informative purposes.

# తెలుగు వవ్యాకరణము (ఛందశ్శాస్త్రం)

శ్రీ ప్రసాద్ కట్టుపల్లి, హైద్రాబాద్

తెలుగు వ్యాకరణము (ఛందశ్శాస్త్రం) (2వ భాగము)



గురు లఘువుల స్వభావం

అయితే మనం తిరిగి గురులఘువుల స్వభావము విభజన తెలుసు కుందాము,

లఘువులు .......లేఖనంలో లఘువులను "I" ఇలా గుర్తిస్తారని మనకు తెలుసు, లఘువులకు "ల" అనే నామకరణం కూడ కలదు.

1.హ్రస్వ అచ్చులు అన్నియు లఘువులు..

I I I I I I

అ ఇ ఉ ఋ ఎ ఒ ..,,

2.హ్రస్వ అచ్చులు తో కూడిన హల్లులు లఘువులు .

I I I I I I I I

క గి తు పు నృ మె రె డె

3.దీర్ఘాలు కాని ద్విత్వాక్షరాలు లఘువులు ....

I I I I I I I

క్క గ్గ ప్ప మ్మ య్య ర్ర వ్వ

4.దీర్ఘాలు కాని సంయుక్తాక్షరాలు లఘువులు...

I I I I I I I I

క్య గ్ర ష్ల మ్న వ్య ర్త ల్మ హ్య

5.తేల్చి పలకబడే రేఫ(ర)తో కూడిన అక్షరాలులఘువులు  వాటి ముందున్న అక్షరములు కూడ లఘువులే.,,, ,....

I I I        I I I      I I I

అద్రుచు    విద్రుచు   కద్రువ

6.అర సున్న తోకూడిన అక్షరాలు లఘువులు ...

I I      I I     I I

అఀట  ఇఀక వఀక (ప్రస్తుతం మన తెలుగు భాషా వ్యహారంలో అరసున్న వాడుకలో లేదు )

పద్యాలలో ఎక్కడైనా పై అక్షరాలు పలికే వారు ఏకమాత్రా కాలంలోనే పలకాలి, పలుకుతారు, అలా పలికితేనే అవి లఘువులు అవుతాయి.

....,..."గురువు" అక్షరాల నిర్ణయం ,,......

లేఖనం లో "U"గుర్తు తోనేకాక గురువులకు"గ" అనే నామకరణం కూడ కలదు ......

1.దీర్ఘాచ్చులు గురువులు ,,,

U  U  U   U    U  U U U

ఆ ఈ ఊ ఋూ ఏ ఐ ఓ ఔ

2.దీర్ఘాచ్చులతో కూడిన హల్లులు గురువులు.,,,.....

U  U U   U   U   U  U

కా గీ పూ టూ మే సై తో

3.దీర్ఘాలైన ద్విత్వాక్షరాలు .గురువులు

U    U  U     U     U     U

క్కా గ్గా ప్పా మ్మా య్యా ర్రా

4.ద్విత్వాక్షరాలకు ముందున్న(దీర్ఘమైన కాకున్న)అక్షరాలు గురువులులు.

U I      U I     U  I   U I   U I     U I

అక్క   అమ్మ ముక్క లక్ష  ధర్మ   నాన్న

"అక్క" అనే పదము లో "అ"అనే అక్షరం పుటుకతో లఘువు కాని పైన తెలిపిన నియమాను సారము గురువుగా రూపాంతరం చెందినది,,,.,.,,,,"నాన్న" అనే పదంలో "నా" అనే అక్షరం పుటుకతో గురువు పైన తెలిపిన నియమాను సారం కూడ గురువె, ఈ భేదము ను  గుర్తెరిగి గమనములో ఉంచుకోవలెను.,

ధీర్ఘాలైన సంయుక్తాక్షరాలు .,,గురువులు

వ్యా U,,,న్యా.,U.

5.సంయుక్తాక్షారాలకు ముందున్న(దీర్ఘాలు అయినా కాకున్న )అక్షారాలు గురువులే

U I U I U I U I U I

కన్య రమ్య కల్వ మాన్య రాట్న

" క" "ర" అనే అక్షరాలు జన్మతః లఘులు కాని పైన ఉదహరించిన నియమానుసారం గురువులు అయినాయి. పై ఉదాహరణ లో" మా.,,,రా" అనే అక్షరాలు ధీర్గాక్షరాలు కావున గురువులు పైన తెలిపిన నియమాను సారం కూడ గురువులే,,

6.నిండు (ం) సున్నాతో కూడిన అక్షరాలు గురువులు....

U U U U U

కం మం నం రం మం

U U U U U U U I U I

అందం చందం గంధం గంగ మండు

7.విసర్గ(ః)కూడిన అక్షరాలు గురువులు

U U U U U

కః నః మః తః రః

8,పొల్లు హల్లుతో కూడిన అక్షరాలు

గురువులు..,,,,,,,(దీర్ఘములైనను కాకున్నను)

U U U I U I I U I I U

నన్నున్ ఎందరిన్ బలముల్ పయనీర్

పై విధముగా మన భాష లోని ప్రతి అక్షరాన్నీ "గురువు" గానో లెదా "లఘువు" గానో గుర్తించటం జరుగుతుంది ,,.

ఇక్కడ మనం ఒక ముఖ్య విషయం గమనించాలి,,,,

అరసున్న,,,,,,నిండుసున్న,,,,,విసర్గ.,,,,పొల్లు హల్లు ,,,ఈనాలుగింటికి గురువుగానో లఘువుగానో ప్రత్యేక స్థానం అక్షరమాలలో లేదు ఏదో ఒక అక్షరంతో కలసి నప్పుడు మాత్రమే వాటికి ఒకస్థాన బలం చేకూరుతుంది,,అరసున్నా తో కూడిన అక్షరం లఘువుగాను,,,నిండుసున్న,,విసర్గ,,,,పొల్లు హల్లుతో కూడిన అక్షరాలు గురువు గాను గుర్తించ బడతాయి,

అర సున్న,,,,,,,నిండుసున్న.,,,,విసర్గలను గూర్చి,,,ఇవి ఉభయాక్షరాలని అచ్చులతోను హల్లుల తోను కలిపి పలకభడతాయని వీటికి ప్రత్యేకంగా గురు లఘువుల గుర్తింపు లేదని ఇంతకు ముందు పాఠములో కూడ మనం తెలుసు కున్నాము,,.,,

పై నియమాలను అనుసరించి ఒక పదములోని ప్రతి అక్షరము గురువు,,,లేదా లఘువు అయిఉంటుంది,,,,,, కావున గురు లఘువుల లక్షణాలను అన్వయించుకొంటూ పద్య రచన చేయుటకు మనం చేసే అభ్యాసం సాధన మన ప్రావీణ్యతను ఛందశ్శాస్త్రంలో పెంపొందించు కొనుటకు తొలి మెట్టుగా గుర్తించాలి ఒక పదములోని ఏ అక్షరమైనా అది గురువా లేక లఘువా గుర్తించ గలగటం చంధస్సుకు కీలకమైన విషయం,మీరందరు సాదన చేసి సంపూర్ణ విజయం సాధిస్తారని ఆశిస్తూ,, ,

గణములు:-

మనం గురు లఘువులు ఎలా గుర్తించాలో తెలుసు కున్నాము ఇప్పుడు గణాలు ఏర్పడే విధానము తెలుసు కుందాము.......

"గణము" (పదము.,,,మాట)అంటే సమూహము అని అర్థం ,గురు లఘువుల సమూహమే గణం.ఒకే గురువు లేదా ఒకే లఘువు తో కూడ గణం ఏర్పడ వచ్చు,లేదా గురు లఘువుల సమూహం కూడ గణం గాఏర్పడవచ్చు.ఈ గణాలు స్వరుపాన్ని బట్టి స్వభావాన్ని బట్టి రెండు రకాలుగా ఏర్పడతాయి.

స్వరుపాన్ని బట్టి ఏర్పడే గణాల విభజన ,,,,,,ప్రదాన గణాలు ....ఇవి నాలుగు రకాలు.

1.ఏకాక్షర గణాలు ..,..,,

ఒకే గురువు గాని ఒకే లఘువు గాని ఉంటుంది.

U I I U

శ్రీ ర మ గౌ.,,,,ఏకాక్షర గణాలు ఎల్లప్పుడూ రెండే వుంటాయి . 1 గురువు,,2.లఘువు

2.ద్వ్యక్షర గణాలు .,,,,,,,,

రెండేసి అక్షరాలతో ఏర్పడే గణాలు.ఇవి నాలుగు రకాలు .

a) ఒక గురువు ఒక లఘువు తో ఏర్పడే గణం.(గల,,హగణము అని కూడ నామకరణం కలదు)

U I U I U I U I U I

రామ రాణి సీత కృష్ణ రాజు ఇలా ఒక గురువు ఒక లఘువు తో ఏర్పడిన గణాలను"గల" అని అందురు,...."హగణము" అనే పేరు కూడ కలదు.

b) ఒక లఘువు ఒక గురువు తో ఏర్పడే గణాలు (లగ,,వగణము,అనే పేరు కూడ కలదు)

I U I U I U I U I U

రమా సిరీ కృషీ చెలీ కదా

కేవలము ఒక లఘువు ఒక గురువు తోఏర్పడిన గణం కావున" లగ "అని పేరు దీనినే "వగణము "అని కూడ అంటారు.

c) రెండు గురువు లతో ఏర్పడే గణాలు,,(గగము.,,,,,గా అని కూడ అందురు)

U U U U UU U U UU

రామా రాజా సీతా కృష్ణా రాధా

రెండు గురువులతో ఏర్పడిన గణాలు కావున "గగ" అని పేరు వీటికి (గా )అనే పేరు కూడ కలదు .

d)రెండు లఘువులతో ఏర్పడిన గణాలు (లల ,,,,,లా)

I I I I I I I I I I

రమ జయ హరి శివ ఇది

రెండూ లఘువులే కనుక "లల" అని పేరు.వీటిని "లా" అని కూడ అంటారు.

ఈ విధముగా ఏర్పడిన నాలుగు గణాలను ఒక క్రమముగా మనం వ్రాసుకుంటే...,,.,

గురువు లఘువు UI గలము హగణము

లఘువు గురువు IU లగము వగణము

గురువు గురువు UU గ గ గా

లఘువు లఘువు I I ల ల లా

పై విధముగా ద్వ్యక్షర గణాలు నాలుగు రకాలుగా మాత్రమే,, ఏర్పడతాయి .

,,,,. ,,, సశేషం,..

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖

# అమ్మ భాషలో గొప్పతనం

శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ



ఈ చిత్రాన్ని చూస్తే మీకేమనిపిస్తోంది? మన తెలుగు అక్షరాలలో 'అమ్మ' లో 'అ' లా ఉంది కదా!  కానీ ఇది ఆస్ట్రేలియా సిడ్నీలో పిల్లల ఆసుపత్రి దగ్గర ఉన్న భవంతిపై ఈ చిహ్నాన్ని చూసి అటువైపుగా వెడుతున్న నేను అచ్చెరువొంది, నా కెమెరాలో చిత్రాన్ని దాచుకున్నాను. తల్లి బిడ్డను హృదయానికి హత్తుకున్నట్లుగా చూపిన పాశ్చాత్యుల భావన, మనం తెలుగులో నేర్చుకునే మొదటి మాట, అమ్మ లో 'అ' కి ఎంత అద్భుతంగా ఇమిడిపోయిందో కదా!

❖❖❖❖❖

Belhaven Manor
a function lounge
82 Station Street,
Wentworthville-2145
Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683
e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au

❖❖❖❖❖

# మన భాషని మరవొద్దు

- డా. మూర్తి చెన్నాప్రగడ, సిడ్నీ

శిశువు కి పుట్టగానే వినబడే శబ్దాలని బట్టే భాష అనే ఊహ ఏర్పడుతుంది. తల్లి ఒడిలో ఉండగా నేర్చిన మాటలే మన భాష కి బాటలు - అదే 'మాతృభాష '. అమ్మ భాషని వేరేగా అభ్యసించనవసరం ఉండదు, అవలీల గా అలవాటవుతుంది రసాస్వాదనకైనా భావ ప్రేరేపణకైనా మాతృభాష ముఖ్యం.

కానీ నేడు పిల్లలు పుట్టీ పుట్టగానే పలు భాషలలో పదాలని కలియగూర్చిన సంభాషణలే వింటున్నారు. ఈ భాషాసాంకర్యం వల్ల వారి వాడుక భాష సంకర భాష గా తయారయ్యింది. ప్రవాస భారత సంతతి కన్నా ఇది భారతీయ వాసుల్లోనే చాలా తరచుగా కనిపిస్తుంది. ఇక ప్రవాస భారతీయుల పిల్లలు పూర్తిగా ఆంగ్ల భాష కే అలవాటు పడతారు. కాబట్టి వారి తల్లి భాష ని నేర్చుకోవడం కాని కనీసం అందుకు ప్రయత్నించడం కాని అరుదుగానే చూస్తాము.

భాషా జ్ఞానం ఏర్పడాలంటే శబ్ద పరిచయం ఉండాలి. తరచుగా వినడం వల్ల మాటల శబ్దాలు, వాటి ప్రయోగాలు తెలుస్తాయి. భాష తో పరిచయం పెరిగితే అది భాషా పరిజ్ఞానాకి ఆస్కారం కలిపిస్తుంది. ఆ పై ఆసక్తి అభిరుచులని బట్టి భాషలో ప్రావీణ్యాన్ని సంపాదించుకోవచ్చు.

మన భావి తరాల వారికి మన భాష పై ఆసక్తి కలిగించాలన్నా మక్కువ కలిపించాలన్నా మనం పరస్పరం మన భాషలో సంభాషించొకోవడం అలవర్చుకోవాలి. అంతే కాక పిల్లలతో మన భాషలో పలకిరించడం మాట్లాడడం వల్ల వారికి భాష తో పరిచయం ఏర్పడడానికి దోహద పడవచ్చు.

మనసారా మన మాతృభాషలో ఓ మూడు ముక్కలు మాట్లాడుకోవడం మహా ప్రయాస కానవసరం లేదు. రోజు వారీగా ముచ్చటించుకోవటానికి భాషలో పాండిత్యం అక్కర లేదు. సులభమైన సరళమైన భాష మన తెలుగు భాష - మన తెలుగు భాషలో ఉన్న అందం, ఔన్నత్యం గురించి కొత్తగా చెప్పుకోనవసరం లేదు.

'చక్కెర పొంగలి తీపిరుచులు/ చక్కిలాల కరకరలు/ కోయిలమ్మ కుహుకుహులు/ మైనాపక్షి మధుర పలుకులు/ తన మనసు నిండా పొదువుకున్న/ పచ్చిపాల మీగడంటి అచ్చమైన భాష/ అదే అదే మన మాతృభాష..'
అని ఎవరన్నారో తెలియదు కాని మన తెలుగు భాష ని అతి రమణీయం గా వర్ణించారు! పద్యాలలోనూ కావ్యాలలోనూ ఉపయోగించే గ్రాంధిక భాషే కాదు, మనం రోజు మాట్లాడునే వాడుక (వ్యావహారిక)భాష లో కూడా అందమైన పదాలు అద్భుతమైన పద ప్రయోగాలు దొరుకుతాయి మన తెలుగు భాష లో. ముత్యాల్లాంటి తెలుగు మాటలని వినసొంపుగా వాక్యాలల్లుకుని ముచ్చటగా ముచ్చటించుకోవచ్చు ఎంచక్కా!

అలాగని ఇతర భాషలేవీ వాడకూడదు అనను; తెలుగే ముద్దు పరాయి భాష వద్దు అని అనడం సబబు కాదు. ఏ భాషకున్న అందం ఆ భాషది. అయితే మనం మాతృభాష లో సంభాషించునేటప్పుడు పరభాషా పద ప్రయోగం మితంగానూ - సందర్భానుచితంగానూ చేయగలగాలి. ఆ విధంగా అయితే భాషలోని స్వచ్చతని, సౌందర్యా న్ని ఆస్వాదించగలుగుతాం.

భాష అన్నది మన భావాలని వ్యక్తపరుచుకోవడానికి ఉపయోగించే ఎన్నో సాధనాలలో ఒకటి మాత్రమే. స్వచ్ఛమైన భాష స్వచ్ఛమైన భావాలకు అద్దం పడుతుంది; అలాగే సరళమైన భావాలు సరళమైన పదాలుగా వెలువడుతాయి. అయితే భాష

కేవలం అంతరంగ మనో భావాలని ప్రకటింప చేయడమే కాక మన సంస్కారాన్ని, విలువలని, సాంప్రదాయాలని కూడ ప్రతిబింబిస్తుంది, ఎందుచేతనంటే మన నడవడిక, స్వభావం అన్నవి మన సంస్కృతి వల్ల ప్రభావితాలే గనక!

ఆ విధంగా భాష మన సామాజిక నైజానికి అద్దం పడుతుంది. అందుచేత భాష ని కేవలం వ్యక్తిగత అంశంగానే కాదు, సామాజిక సంపద గా కూడ పరిగణించాలి!

అటువంటి సంపద ని కాపాడుకునే బాధ్యత అవసరం మనకందరికీ ఉంది.

సమిష్టిగా సంకల్పిస్తే తప్పకుండా సాధ్యం అవుతుంది కూడా!

అందుకే సాధ్యమైనంత వరకూ మన భాష లో సంభాషించే ప్రయత్నం చేద్దాం

తెలుగు భాష వాడుకని ప్రతీ రోజూ వేడుక గా జరుపుకుందాం!

❖❖❖❖❖




❖❖❖❖❖



*Natures*

*Valley*

Art By

*Pranavi*

*Gollapudi*

❖❖❖❖❖









❖❖❖❖❖

**తాత నులక మంచం**

- డా. మూర్తి చెన్నాప్రగడ, సిడ్నీ

పొద్దంతా
వీధెంబడి నడిచొచ్చే
ప్రతి వాడి నీ పలకరించి
చిరునవ్వొకటి చిలకరించి
కులాసా కబుర్లాడుతూ
కాలం గడిపేందుకు
తాత కి వసారాలో నులక మంచం....

జీవిత సాయంకాలంలో
నింపాది గానిశ్శబ్దంగా
తను నింగికి నిచ్చెన వేసుకు పోతే,
తుదియానంలో శ్రమ లేకుండా
సాగేందుకు తాతకు ఆసరాగానూ......

....అదే నులక మంచం!




❖❖❖❖❖

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

❖❖❖❖❖

# అబద్ధాల ప్రపంచం

శ్రీ యర్రంశెట్టి శాయి, హైద్రాబాద్

బేసిక్ గా మనల్ని ఎల్లప్పుడూ నిజాలే మాట్లాడే వాళ్ళుగానే దేవుడు పుట్టిస్తాడు.

ఉదాహరణ ఏమిటంటే చిన్నపిల్లలు!వాళ్ళు ఎప్పుడూ అన్నీ నిజాలే చెప్తారు. బహుశా అందుకేనేమో బాల వాక్కు బ్రహ్మ వాక్కు అంటారు.

వాళ్ళ మాటలు మనకి మొదట్లో హాపీ గానే ఉంటాయ్ గాని ఒకోసారి ఈ దానివల్ల చాలా ఇబ్బందులు కూడా ఎదురవుతూ ఉంటాయ్.

ఏరా చిన్నూ-మీ నాన్న ఇంట్లో ఉన్నాడా?

వున్నాడు గానీ ఎవరడిగినా ఇంట్లో లేడని చెప్పమన్నాడంకుల్-

ఇంటికి బంధువులొస్తారు.

మమ్మీ ఇవాళ ఎవరో చిల్లర గాళ్ళు మనింటికి భోజనానికి వస్తారన్నావ్-వీళ్ళేనా?

ఇలాంటి కొన్ని అనుభవాల తర్వాత తల్లిదండ్రులు పిల్లలకి అబద్ధాలు మాట్లాడటం నేర్పిస్తారు.

అలా నిజాలు పలక్కూడదురా-పిచ్చి సన్నాసీ-అబద్ధాలు చెప్పకపోతే అభాసు పాలై పోతావ్-అంటూ నీతి చెప్తారు.

దాంతో కొద్ది రోజులకు వాళ్ళు అబద్ధాలు పలకడం లో ఎక్స్పర్ట్స్ అయిపోతారు.

అలా మనకిష్టం లేకపోయినా జీవితమంతా అబద్ధాలమయం అయిపోతుంది. ఎందుకంటే మన చుట్టూ వున్న వాళ్ళల్లో మెజారిటీ అబద్ధాలను నమ్ముకుని వుంటారు.

కరిష్మా ! నేను నిన్ను ఎంత గాఢంగా ప్రేమిస్తున్నానంటే నువ్వు లేకపోతే నేను బ్రతకలేను.అంటాడు విజయ్.

నిజం చెప్పు.నువ్వు ఇంతకు ముందు ఈ డైలాగ్ ఎవరికీ చెప్పలేదా? అడుగుతుంది కరిష్మా. అతను కంగారు పడతాడు. నిజం చెప్పాలా వద్దా చెప్పాలా వద్దా అని.

అలవాటు ప్రకారం అబద్ధం గెలుస్తుంది.ఒట్టు-నువ్వే నా ఫస్ట్ అండ్ లాస్ట్ లవ్ –అనేస్తాడు.

ఆ పిల్ల హాపీగా ఫీలవుతుంది.ఈ ప్రశ్న అతను నన్నడుగుతాడేమో-అప్పుడేం చెప్పాలి?అని కంగారు పడుతూంటుంది.

ఇలా వాళ్ళ మధ్య అబద్ధాల ఆట మొదలవుతుంది.సాధారణంగా చాలామంది ఎప్పటికప్పుడు ఎవరికీ అబద్ధాలు చెప్పకూడదని అనుకుంటారు గానీ పరిస్తితులు లెలావస్తాయంటే ఒక్కరోజు కూడా అబద్ధం చెప్పకుండా గడవదు.ముఖ్యంగా గవర్నమెంట్ ఆఫీసుల్లో-

ఏంటీ? మళ్ళీ లీవా? మొన్నేగా మీ అమ్మమ్మ చచ్చిపోయిందని లీవ్ తీసుకున్నావ్?

అవున్సార్-అది నెల రోజుల కిందట సంగతి-

మరి ఇప్పుడేంటి?

మా తాతయ్యకి రెండో పెళ్లి సార్ –

ఆ?ఈ వయసులో రెండో పెళ్ళా?

పెద్ద వయసేం కాద్సార్-అరవై ఆరే-

నెల రోజులు గడుస్తుంది.

మళ్ళీ లీవా?నెల కిందటేగా తాతయ్య రెండో పెళ్లి అని లీవ్ తీసుకున్నావ్?

ఇవాళ తాతయ్య పోయాడు సార్ –

ఆ? పోయాడా? అవున్సార్-బన్సీలాల్ పేట లో అంత్యక్రియలు-

నెల రోజులు గడవగానే మళ్ళీ వస్తాడు.

మళ్లీ లీవా? మీ తాత పోనే పోయాడుగా- ఇప్పుడేంటి?

మా రెండో అమ్మమ్మకి పెళ్లి సార్ – ఇలా దీనికిక అంతం ఉండదు.

చాలామంది 'ఈ నూతన సంవత్సరం నుంచీ నేను అబద్దాలు చెప్పను.' అని డెసిషన్ తీసుకుంటారు. ఆ విషయం తెలుసుకున్న వెల్ విషర్స్ వారిని అభినందిస్తారు. సరిగ్గా అప్పుడే ఒక ఫ్రెండ్ వస్తాడు. అతను ఈ మధ్య ఉద్యోగం కూడా మానేసి మందు కొట్టి రోడ్ల మీద పడి పోతున్న సంగతి వాళ్లకు తెలుసు-

హాయ్ ఏమిటిలా వచ్చావ్?

అదే-ఇవాల్టి నుంచీ నువ్ అబద్దాలు చెప్పనని డెసిషన్ తీసుకున్నావని మన ఫ్రెండ్స్ చెప్పారు-విష్ యూ ఆల్ ది బెస్ట్ –

థాంక్యూ-

అర్జెంట్ గా థౌజండ్ రుపీస్ లోన్ కావాలి బాస్ –

ఏమిటంత అర్జెంట్?

మా మిసెస్కి సీరియస్ గా ఉంది-హాస్పిటల్లో చేర్పించాను.మెడిసన్స్ కి మనీ కావాలి.ఎల్లుండి వాపస్ ఇచ్చేస్తా-

అతను చెప్పేది అబద్దమని తెలిసి పోతూనే వుంటుంది.

సారీ బ్రదర్-ప్రస్తుతం నాదగ్గర మనీ లేదు –మొన్నే మా బంధువులకి ఇచ్చా అంటూ అబద్దం చెప్పి తప్పించుకుంటారు.దాంతో కొత్త సంవత్సరం అబద్దంతో మొదలవుతుంది.

అంకితా నేను అన్నీ నిజాలే మాట్లాడతానని నీకు తెలుసు.నువ్వు నా ప్రేమని కాదు అంటే నేను చచ్చిపోతాను-

కాదు-కాదు-కాదు-ఇంక చావ్ -

సంవత్సరం తరువాత అతను మల్టీప్లెక్స్ లో కనిపిస్తాడు మళ్ళీ.

కాదంటే ఆ రోజు ఛచ్చిపోతానన్నావుగా?

కాని నా ఆయుష్షు పూర్తవాలిగా సీతా?

ఆ-సీతానా ? నాపేరు కూడా మర్చిపోయావా?

ఓ –నీతో కూడా అదే డైలాగ్ చెప్పానా-సారీ-

అన్ని గవర్నమెంట్ డిపార్ట్మెంట్లూ మనతో అబద్ధాలు చెప్పించే వరకూ వదలవ్.

అబద్దం చెప్పండి-టాక్స్ తక్కువ కట్టొచ్చు-

ఇంతవరకూ మీకే వ్యాధులూ రాలేదని అబద్ధం చెప్పండి.లేకపోతే హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వరు-

ఇలా మన చుట్టూ వున్న వాళ్ళందరూ మనం అబద్ధాలు చెప్పడానికి ఎవరికి తోచిన సాయం వారు చేస్తారు.

❖❖❖❖❖

# బొట్టు ప్రాముఖ్యత

సేకరణ: బొగ్గవరపు మల్లికార్జున రావు



'కస్తూరి తిలకం లలాటఫలకే వక్షస్థలే కౌస్తుభం' అనే శ్లోకం వినని వాళ్లుండరు. సంస్కృతంలో 'తిలకమ్' అని, తెలుగులో 'బొట్టు' అని అర్థం. మన నుదుటిలో జ్ఞాన నేత్రం ఉండేచోటు అంటే రెండు కనుబొమల మధ్య ఆజ్ఞాచక్రానికి తగులుతూ ఎఱ్ఱని కుంకుమ బొట్టు ప్రతినిత్యం పెట్టుకోవాలని యోగశాస్త్రం చెబుతోంది. మానవ శరీరంలో వేల సంఖ్యలో నాడులున్నాయి. ఇవి ప్రాణశక్తిని ప్రవహింపజేసే అదృశ్య నాళికలు. వీటన్నింటికీ కేంద్ర స్థానం లలాట భ్రూమధ్యభాగం, అంటే కనుబొమల మధ్య స్థానం. ఈ స్థానంలోంచి ప్రాణశక్తి కిరణాలు ప్రసారమౌతాయి. ఈ ప్రాణశక్తి కిరణాలు వ్యర్థం కాకుండా ఆపగల మహత్తరమైన శక్తి, కుంకుమ, విభూతి, గంధం, కస్తూరి, చందనం వంటి పదార్థాలకు ఉంది. ఇవి దృష్టి దోషాలను కూడా నివారిస్తాయి. అందుకే మహర్షుల బోధనల వలన నుదుటిపై బొట్టు ధరించడం మనకు సంప్రదాయంగా మారింది. కంకుమలో పసుపు ఉంటుంది. రెండు గుణాలు కలిగిన ఈ కుంకుమను నుదుట గంధం ధరించి దానిపై కుంకుమ ధరిస్తే మంచి ఫలితాలుంటాయి. గంధం జ్ఞానానికి సంకేతం. యోగశాస్త్రం ప్రకారం ఈ రెండు కనుబొమల మధ్యన ఆజ్ఞాచక్రం ఉండే చోట మనం పెట్టుకునే కుంకుమ వేలి ఒత్తిడివలన ఒకరకమైన ఉత్తేజం ఏర్పడుతుంది.

బొట్టు శుభానికి సంకేతం. శుభకార్యాలను ఆహ్వానించడానికి మహిళలకు బొట్టు ఇవ్వడం హిందూ సంప్రదాయంలో ఆనవాయితీ. బొట్టును జగన్మాత సౌందర్య చిహ్నంగా భావిస్తారు. నాగరికత ముసుగులో ఈనాడు యువత కుంకుమ బొట్టుకు దూరమౌతూ ప్లాస్టిక్ స్టిక్కర్లకు దగ్గరౌతోంది. ఈ ప్లాస్టిక్ స్టిక్కర్ల వలన రకరకాల చర్మవ్యాధులకు గురి అవుతున్నారు. హిందూ ధర్మశాస్త్రాల్లో ఉన్న కొన్ని ఆచారాలను, వాటి వెనుక ఉండే వైజ్ఞానిక విషయాలను నేటి యువతులు తెలుసుకోవలసిన అవసరం ఎంతగానో వుంది.కుంకుమబొట్టు మేధస్సును పెంచి వృద్ధిపరచే సాధనంగా మన పూర్వీకులు భావించారు. ఈ కుంకుమ బొట్టు స్త్రీల ముఖారవింద ఆకర్షణతోపాటు ఆరోగ్యసూత్రాలు దాగి ఉన్నట్లు, హిందూ స్త్రీ నుదుటి బొట్టు లేకపోవడం ముఖం కళావిహీనంగా అగుపిస్తుంటుంది. ప్రాచీన కాలంనుండి ఆచారంగా వస్తోన్నది. పూజాదికాలలో, వివాహ శుభకార్యాలలో ఏ శుభకార్యాలలోనైనా కుంకుమ ధరించడం సంప్రదాయంగా వస్తోంది. తిలకధారణ జీవితంలో సుఖశాంతులు, శుభాలు కలిగిస్తుంది. నుదుట బొట్టు లేకుండా చేసే దానం, స్నానం, హోమం, పుణ్యకార్యాల, తపస్సుకాని నిష్ఫలమవుతాయని, మహర్షులు, సాధువులు, దేవతా ఉపాసకులు నుదుట తిలకం ధరించేవారు. నిత్య నైమిత్తిక కామ్యకర్మలు, శ్రాద్ధకర్మలు నుదుటిన బొట్టులేకుండా చేయడం వలన నిష్ఫలమవుతాయని మన ధర్మశాస్త్రాల్లో కూడా పేర్కొనబడింది. కట్టు బొట్టు అనేమాటను మనం తరచూ వింటుంటాం. అసలు బొట్టు ఎందుకు పెట్టుకోవాలో చూద్దాం. మన సంప్రదాయం ప్రకారం ఇది వచ్చింది. ఆధ్యాత్మిక వికాసానికి ఇది గుర్తు. రెండు కనుబొమల మధ్య, పరమశివుడి మూడో కన్ను ఉన్న చోట మనం బొట్టు

పెట్టుకుంటాం. బొట్టులో కుంకుమ, గంధలేపనం, విభూది ధరిస్తాం. శరీరంలో షట్చక్రాలలో ఒకటైన ఆజ్ఞా చక్రం ఉన్నచోట ఈ బొట్టు పెడుతాం. ఇక్కడ కుంకుమ ధరించడం వల్ల అది సూర్యకిరణాలోని ఔషధీయతత్వాన్ని గ్రహించి మెదడుకు సరఫరా చేస్తుంది. భ్రూమధ్యమంలో గంధలేపనం, కుంకుమ. విభూతిని ఉదయం, సాయంత్రం ధరించడం వల్ల ఎన్నో రుగ్మతలు తొలగిపోయి నాడీ వ్యవస్థ జాగృతమవుతుంది. ఇంకో విషయం ఏమిటంటే ఆత్మకు చిహ్నంగా కూడా ఈ బొట్టును మనం భావించాలి. ఇలా బొట్టు ధరించిన వారిపట్ల ఒక విధమైన గౌరవభావం ఏర్పడుతుంది. ఇది నా పాండిత్య ప్రకర్ష కాదు. కేవలం సేకరించినది. వీటి రచయితలకు నా నమోవాకములు.

❖❖❖❖❖

## హాస్యపుజల్లు

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

| | |
|---|---|
| 1. ఉదయం నించి సాయంత్రం దాకా కూచోకుండా, దేనికీ ఆనుకోకుండ, ఎండలో నిలబడి చేసే ఉద్యోగం ఏది?<br>క్రికెట్ అంపైరింగ్ |  |
| 2. జీవితంలో ముందుకు సాగాలంటే ఏం చేయాలి?<br>క్యూలో ముందు నుంచోవాలి. |  |
| 3. ఒరేయి చింటూ! నగ్నసత్యం అంటే ఏమిటిరా?<br>చింటూ: మా ఇంటి దగ్గర సత్యం అనే నాలుగేళ్ళ పిల్లాడున్నాడున్నాడండి. వాడెప్పుడూ బట్టలు లేకుండా తిరుగుతాడు. వాడ్ని అందరూ నగ్నసత్యం అని పిలుస్తుంటారు. |  |
| 4. గుర్రం గాడిదతో అంటుంది: ' నీకంటే నేనే గొప్ప.<br>గాడిద: ' కాదు, నేనే గొప్ప.'<br>గుర్రం: ' కాదు, నేనే గొప్ప.'<br>గాడిద: ' కాదు, నేనే గొప్ప.'<br>గుర్రం: ' ఈ వాదులాటెందుగ్గాని, ఏదీ, నీ గొప్పతనం నిరూపించుకో.'<br>గాడిద: ' నీకు తెలీందేముంది? మనుషుల్లో గాడిద అని ముద్దుగా నా పేరే పెట్టి పిలుచుకుంటారు గాని, గుర్రం అని ఎవరూ పిలుచుకోరు.' |  |

5. తల్లి: ' ఏరా రాముా! ఈ కాఫీకప్పులో ఈగ పడితే పడెయ్యక మూత పెట్టావేం?'

రాము: ' ఇంకో ఈగ పడకుండా పెట్టానమ్మా.'



6. పక్కింటి పంకజం వనజతో గొప్పగా అంటోంది, ' నేను పులిహోర చేసానంటే మూడు రోజుల వరకు ఉంటుందనుకో.'

వనజ: ' నేను చేస్తే అప్పటికప్పుడే ఊదేస్తారు.'



7. ఓ మంత్రిగారు ఉపన్యాసం ఇస్తున్నారు. ఆయన వాక్యం పూర్తి కాకుండానే జనం లోంచి చప్పట్లు మారుమ్రోగి పోతున్నాయి.

పి.ఏ.తో అంటున్నారు, ' చూసావా, నా ఉపన్యాసానికి చప్పట్లు మారుమోగి పోతున్నాయి?'

పి.ఏ.: ' అవి మీ ఉపన్యాసానికి వచ్చే చప్పట్లు కావు సార్. దోమల్ని కొట్టుకుంటున్నారు. మీరు మీ ఉపన్యాసం ముగిస్తే ఎప్పుడెళి పోదామా అని చూస్తున్నారు ఈ కిరాయి జనం.'



8. టీచర్: ' రాముా, కాలాలు ఎన్ని, అవి ఏవి?'

రాము: ' కాలాలంటే?'

టీచర్: ' సీజన్స్. ఇప్పుడే సీజను జరుగుతోంది?'

రాము: ' ఓ, అవా? సీజన్స్ చాలా వున్నాయి. ఎప్పుడే సీజను వస్తుందో తెలీదు. సీజనల్ గా సీజనులు మారుతూ వుంటాయి.

ఒకప్పుడు యాసిడ్ సీజనుండేది. ప్రేమించకపోతే అమ్మాయిల మీద యాసిడ్ పోసేవారు. తరవాత గొడ్డళ్ళతో నరికే సీజను.

తరవాత బ్లేడుతో కోసే సీజను. తరవాత అత్యాచారాల సీజను. తరవాత గేంగ్ రేప్ సీజను. తరవాత గేంగ్ రేప్ చేసి చంపేసే సీజను.

ఇప్పుడు నడుస్తోంది స్నేక్ గేంగ్ రేప్ సీజను. వచ్చే సీజను ఇంకెంత ఘోరంగా వుంటుందో ఇంకా తెలీదు టీచర్!'



| | |
|---|---|
| 9. భర్త: ' ఏమేవ్, ఇక్కడ నా ఫేంటుండాలి, ఏదీ?'<br>భార్య: ' అబ్బ! విసిగించకండి. స్టీలు సామాను వాడికి వేసా. ఓ ఫేంటు వేస్తే గిన్నె ఇస్తానన్నాడు. చూడండి, ఎంత బాగుందో గిన్నె! ఐనా మీరు న్యూస్ రీడరేగా! ఎలాగూ టై, కోటు వేసుకుంటారుగా? కింద డ్రాయరేసుకోండి. ఫేంటు లేకపోయినా ఎవరికీ కనబడదుగా?' |  |
| 10. అమెరికా ప్రెసిడెంటు అబ్రహాం లింకన్ బహు చమత్కారి. ఒకసారి ఆయన దగ్గిరకి ఒక పొడుగాటి వ్యక్తి వచ్చి, ' మీకంటె నేను పొడుగు. తెలుసా?' అన్నాడు గర్వంగా.<br>' ఐతే మీ అరికాల్లో సూది గుచ్చుతే ఎంత సేపట్లో మీకు తెలుస్తుంది?' అన్నాడు లింకన్. |  |
| 11. ఒక లావుపాటి ఆవిడ తన ఐదేళ్ళ చింటూని తీసుకుని జిమ్ లో చేరదామని వెళ్ళింది.అక్కడ ఉయ్యాలలో ఇద్దరు చంటిపాపలున్నారు.<br>' మమ్మీ! షాపింగ్ కెడదామని ఇక్కడికెందుకు తీసుకొచ్చావు?'<br>' ఇందులో చేరదామని.'<br>' ఎందుకు?'<br>' ఇక్కడ ఎక్సర్ సైజులు చేస్తే సన్నబడి బాగా చిన్నగా వుంటారు.'<br>' మమ్మీ, వద్దు మమ్మీ. ఇక్కడ చేరద్దు. నువ్వు కూడా అలా చిన్నగా ఐపోయి, ఉయ్యాల్లో పడుంటే, నన్నెవరు చూస్తారు?'<br>అంటూ ఏడుపు లంకించుకున్నాడు. | <br> |

❖❖❖❖❖



# అమ్మకళ్ళు

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

గువ్వలచెన్నాకి రిజర్వేషను లేకుండా రైలు ప్రయాణం చెయ్యడమంటే చాలా చిరాకు. ఎక్కడికి వెళ్ళాలన్నా పదిహేను రోజులు ముందుగానే ప్లాన్ చేసుకుని, ఆన్ లైన్ లో టికెట్ రిజర్వ్ చేసుకుని, తాపీగా, హాయిగా వెళ్తాడు. అసలే సీనియర్ సిటిజన్! దానికి తోడు, ' అరవై అయిదు సంవత్సరాలుగా నీ భారీ కాయాన్ని మోస్తున్నాం, ఇంక మా వల్ల కాదు ' అని మోకాళ్ళు మొరాయించడంతో, మోకాళ్ళకి ఆపరేషను చేయించుకున్న వాజ్ పేయి గారి పరిస్థితి టి.వి.లో చూసిన వాడు కనక, ఆపరేషనుకి దూరంగా వుండాలని నిర్ణయించుకున్న వాడు కనక, మూడు కాళ్ళతో నడుస్తున్నాడు. అంతే కాకుండా, ఈ వార్ధక్యంలో ఆయనకు తోడు నీడగా వుంటామని మంచి మనసుతో ఆయన శరీరంలోకి ప్రవేశించిన మధుమేహం, రక్తపు పోటులని ఆదరిస్తున్న వాడు కనక, బస్సులో ప్రయాణం చేసే ప్రసక్తే లేదు. ఎందుకంటే మధుమేహం వల్ల వేళాపాళా లేకుండా ప్రకృతి ఎప్పుడూ పిలుస్తూనే వుంటుంది. (Nature's call). అందుకని ఎప్పుడూ రైల్లోనే, రిజర్వేషను చేయించుకునే ప్రయాణం చేస్తాడు. కాని ఈసారి ఆయన ఆశయాలకి భిన్నంగా ప్రవర్తించ వలసి వచ్చింది. లండను నించి వచ్చిన ఆయన మేనత్త మనవరాలికి అకస్మాత్తుగా వివాహం సెటిలవడం, అందుకు సంబంధించిన నిశ్చితార్థం హైదరాబాదులోని తాజ్ త్రి స్టార్ హోటల్ లో వాళ్ళు ఏర్పాటు చెయ్యడం, తన్నిమిత్తం మొట్టమొదట అగ్రతాంబూలం ఆయనకిచ్చి, ఆశీస్సులందుకుని తీరాలని చెప్పడం వల్ల హడావిడిగా నరసాపురం నించి హైదరాబాద్ కి ప్రయాణం కావలసి వచ్చింది.

ఐతే ఆయన బాల్యమిత్రుడు, ఆయన శరీరాన్ని గుత్తకి తీసుకున్న ఆయన శ్రేయోభిలాషి, డాక్టర్ పట్టాభి ఐదు గంటలకే తన కాంపౌండర్ని రైలు స్టేషనుకి పంపించి, రైలు ప్లాట్ ఫారం మీదకి రాగానే జనరల్ బోగీలో సింగిల్ సీటు ఆక్రమించుకోమని సలహా ఇచ్చి పంపడం వల్ల, తరవాత ఆయన్ని తన ఏ.సి.కారులో స్టేషనుకి తీసికెళ్ళి జాగ్రత్తగా రైల్లో కూచోబెట్టడం వల్ల ఏవిధమైన ఇబ్బంది లేకుండా హైదరాబాద్ కి ప్రయాణమయ్యాడు.

డాక్టర్ పట్టాభి, గువ్వలచెన్నా బాల్యస్నేహితులు. అందువల్ల గువ్వలచెన్నాకి వైద్యం ఊరికేనే చేస్తాడు పట్టాభి. ముందర గువ్వలచెన్నా కొంచెం మొహమాట పడ్డా, పట్టాభి చికిత్సావిధానం బాగుంటుంది కనక ఆయన దగ్గరే వైద్యం చేయించుకుంటూ వుంటాడు. పట్టాభి భార్య బహుదొడ్డ ఇల్లాలు. గువ్వలచెన్నాని స్వంత అన్నయ్య కన్న ఎక్కువగా ఆదరిస్తుంది. రైల్లో ఆయనకు ఏ విధమైన అసౌకర్యం కలగకూడదని నాలుగేసి పూరీలు, అల్లం వేసి వండిన వంకయ కూరతో ఒక్కొక్క పొట్లం చొప్పున రెండు పొట్లాలు, అరడజను చక్రకేళీ అరటిపళ్ళు, అన్నీ నీట్ గా పేక్ చేసి ఒక సంచిలో పెట్టి ఆయనకిచ్చింది. ఆయనకు స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అన్న పాట గుర్తుకు వస్తుంది. పట్టాభి గాని, అతడి శ్రీమతి గాని మనీషులు. వారి ఆప్యాయతి తలుచుకుంటే ఎప్పుడూ ఆయన కళ్ళు చెమరుస్తాయి. కొందరు డాక్టర్లకుండే వ్యాపార దృక్పథం పట్టాభిలో కంట్లో కలికమేసుకుని వెతికినా మచ్చుకైనా కనిపించదు.

పాలకొల్లు వచ్చేసరికి రైలు కిటకిటలాడి పోయింది. పట్టాభి పుణ్యమా అని ఆయనకు సింగిల్ సీటు దొరకడం వల్ల నిబ్బరంగా కూర్చున్నాడు. రైలు భీమవరం దాటి గుడివాడ చేరుకునే సరికి బాగా చీకటి పడింది. అదేం దౌర్భాగ్యమో కాని, అన్ని దూర ప్రయాణపు రైళ్ళలోను డైనింగ్ కార్లు వుంటాయి. కాని ఇది వెనకబడిన రాష్ట్రపు రైలేమో, నరసాపురం-హైద్రాబాద్ రైల్లో మాత్రం ఏ సౌకర్యాలు వుండవు. అందరూ భోజనాలకి, టిఫిన్లకి ఆదరా బాదరాగా పరుగులు తీస్తున్నారు. గువ్వలచెన్నా నెమ్మదిగా తన సంచిలోంచి ఒక పూరి పొట్లం తీసి తెరుస్తున్నాడు. ఇంతలో ఒక డెభ్భయి ఏళ్ళ వృద్ధురాలు కర్ర సాయంతో

కుంటుకుంటూ ఆ కంపార్ట్ మెంట్ లోకి జొరబడింది.

'అమ్మా! మూడు రోజుల్నించి తిండి లేదమ్మా. ఆకలితో శోషొస్తోందమ్మా. నాకు డబ్బులు అక్కర్లేదు తల్లీ. ఒక రొట్టె ముక్కో, నాలుగు మెతుకులు అన్నమో దానం చెయ్యండమ్మా. ముసలిదాన్ని. కనికరించండమ్మా. ఆకలితో ప్రాణం పోయేలా వుందమ్మా.' అని అరుచుకుంటూ, అందరూ ఛీ కొడుతున్నా తమాయించుకుంటూ, గువ్వలచెన్నా దగ్గరకొచ్చి, అదే పాత పాట పాడుతూ చెయ్యి చాపింది. ఆయనకు కడుపు రగిలిపోయింది. బ్లడీ బెగ్గర్స్! అసలు వీళ్ళని రైళ్ళలోకి అలౌ చేస్తున్న ఈ భ్రష్టు పట్టిన ప్రభుత్వాన్ని లాగి తన్నాలి అన్నంత కోపం వచ్చింది. 'పోవే ముసలిదానా!' అని కసురుతూ ఆమె కళ్ళలోకి చూసాడు. ఎందుకో గుండె కలుక్కుమంది.

అదే అలసటతో కూడిన చూపు!!
అదే అలసటతో, నిస్త్రాణతో కూడిన చూపు!!!

చిన్నప్పుడు వాళ్ళ ఉమ్మడి కుటుంబంలో, వంటింట్లోనే మ్రగ్గుతూ, నాలుగు గింజలు ఉడకేసి, అందరికీ పెట్టి, వాళ్ళు తృప్తిగా తిన్నాక, తనకంటూ గిన్నెలో ఏమీ మిగలక పోతే, కుండలో నించి గ్లాసుడు మంచినీళ్ళు తీసుకుని తాగి, తృప్తిగా తేన్చే తన తల్లి కళ్ళలోని అలసట ఆ బిచ్చగత్తె కళ్ళలో ఆయనకు కనిపించింది.

గువ్వలచెన్నాకి తన చిన్నతనం గుర్తుకు వచ్చింది. తమది ఉమ్మడి కుటుంబం. ఉమ్మడి కుటుంబం అంటే అసలు సిసలు అర్థంలో ఉమ్మడి కుటుంబం కాదు. ఆయన తండ్రి గారైన శివరావు గారు కలెక్టరాఫీసులో గుమాస్తా. ఆయన భార్య పేరు అన్నపూర్ణమ్మ. పేరుకు తగ్గట్టు ఆవిడ సాక్షాత్తు అన్నపూర్ణమ్మే. వారి కుటుంబంతో పాటు, వారి తమ్ముడు, వారి చెల్లెలి కుటుంబం, మరదలి కుటుంబం కలిసి వుండేవి. ఆయన చెల్లెలి పేరు నాగలక్ష్మి. ఆవిడ భర్త ఒక రైస్ మిల్లులో గుమాస్తాగా పని చేసేవాడు. వారికి ముగ్గురు పిల్లలు. ఒక సారి మిల్లు యజమాని ఏదో అన్నాడని పౌరుషం తన్నుకొచ్చి, ' ఛస్! ఒకళ్ళ చేతికింద నేను పని చెయ్యడమేమిటి? వాళ్ళ మోచేతి కింద నీళ్ళు తాగి నెను బతకాలా?' అనుకుని వెంటనే ఉద్యోగం మానేసాడు.

నాగలక్ష్మి అన్నగారి కాళ్ళ మీద పడి, ' అన్నయ్యా! అమ్మ, నాన్న చనిపోయాక, ఇంక నాకు నువ్వు తప్ప వేరే దిక్కెవరన్నయ్యా? ఆయన ఉద్యోగం ఊడిపోయింది. పిల్లలు పస్తులతో మాడిపోతున్నారు. ఈ కష్టకాలంలో నువ్వు ఆదుకోకపోతే ఇంక మాకు గోదారే దిక్కన్నయ్యా.' అంటూ బుడి బుడి ఏడుపులు ఏడిచింది.

శివరావుగారికి చెల్లెలి కుటుంబం మీద జాలి తన్నుకొచ్చింది. 'సరేలేమ్మా. ఆ భగవంతుడికి అనుగ్రహం కలిగి, తిరిగి మీ ఆయనకు ఉద్యోగం వచ్చేదాకా మా ఇంట్లోనే వుండండి.' అన్నాడు.

ఇక శివరావు గారి తమ్ముడు శ్రీహరి! చిన్నప్పుడు చదువు సంధ్యలొదిలేసి, జులాయి తిరుగుళ్ళు తిరుగుతూ ఎందుకూ పనికిరాని వాడిగా తయారయ్యాడు. (ఖర్మ! ఇప్పటి సినిమాల్లో హీరోలకి జులాయిలుగా, పోకిరీలుగా, ఇడియట్స్ గా వుండడమే కళాత్మకమైన అర్హత! తల్లిని పేరు పెట్టి పిలవడం, తండ్రిని చులకనగా వెటకారం చెయ్యడం అదనపు అర్హతలు!) శ్రీహరి థర్డ్ ఫారం తోనే చదువుకు మంగళం పాడేసి పేకాట, మేజువాణీలే పరమార్థంగా వుండేవాడు. అతడి పోషణభారం కూడా శివరావు గారే తీసుకున్నారు.

శివరావుగారి మరదలు శ్రీలక్ష్మి చిన్నప్పుడే పక్కింటబ్బాయి కామేశంతో ప్రేమలో పడి, పెళ్ళి కాకుండానే తల్లి కాబోతే,

ఇంట్లోవాళ్ళు గుట్టు చప్పుడు కాకుండా ఆమెకు కామేశంతో వివాహం జరిపించారు. అతడికి ఉద్యోగం, సద్యోగం లేదు. చిల్లర మల్లర పనులు చేస్తూ కాలం నెట్టుకొస్తున్నాడు. ఒకసారి శ్రీలక్ష్మి దీనంగా అక్క అన్నపూర్ణమ్మకి సుదీర్ఘమైన ఉత్తరం వ్రాసింది. తమకి పూట గడవడం లేదని, తమ పరిస్థితి ఏమీ బాగా లేదని, వచ్చే ముక్కోటి ఏకాదశి లోగా తన భర్తకు ఏ ఉద్యోగమూ దొరక్కపోతే ఇద్దరం కలిసి ఆత్మహత్య చేసుకోవడానికి నిర్ణయించుకున్నామని ఆ ఉత్తరం సారాంశం.

అన్నపూర్ణమ్మ ఆ ఉత్తరం చదువుకుని గాబరాగా భర్తతో అంది, ' ఏమండీ! మీరు విశాలహృదయంతో చెల్లెలు కుటుంబాన్ని, తమ్ముడిని ఆదరిస్తున్నారు. మా చెల్లెలు రాసిన ఈ ఉత్తరం చదవండి. ఇది చదివినప్పటి నించి నాకు మనసు మనసులో లేదు. మా చెల్లెలు, వాళ్ళాయన ఎప్పుడే అఘాయిత్యం చేసుకుంటారో, ఎప్పుడే వార్త వినాల్సివస్తుందో అని బెంబేలెత్తి పోతున్నాను. కలిగిన దాంతో అలాగే సర్దుకుని బతికేద్దాం. వాళ్ళకి ఏదన్నా ఆధరువు దొరికేదాకా మనతోనే వుంచుకుందామండీ.'

శివరావుగారు కాదనలేక మరదలిని, ఆమె భర్తని తమ ఇంటికి తెచ్చుకున్నారు.

అప్పట్నించి ఆయన ఒక్కచేతి సంపాదనతోనే అందరి ఆలనా, పాలనా జరిగేవి. ఇక ఇంటిపని విషయానికొస్తే ఎవరూ అన్నపూర్ణమ్మ గారికి వీసమెత్తు సాయం చేసేవారు కాదు. అందరూ హాల్లో కూచుని సరస సల్లాపాలు ఆడుకుంటూ పైలాపచ్చీసు, పేకాటలు ఆడుకునేవారు. అన్నపూర్ణమ్మ సహనంతో ఇంటెడు చాకిరీ తనే చేసుకుంటూ వంటింట్లోనే కాలక్షేపం చేసేది. అందరి భోజనాలు అయినాక గిన్నెలు చూసుకుంటే ఆవిడకు తినడానికి ఒక్కొక్కసారి ఏమీ మిగిలేది కాదు. గంపెడాకలిని దాచిపెట్టుకుని, గ్లాసుడు మంచినీళ్ళతోనే కడుపు నింపుకుని, ఆ వంటింట్లోనే చెంగు పరుచుకుని, కృష్ణా రామా అనుకుంటూ కునుకు తీసేది. అల్లా వారంలో నాలుగైదు రోజులు ఆమె పస్తులే వుండేది. కాని తన బాధ ఎవరికీ తెలియనిచ్చేది కాదు.

ఐతే చిన్నవాడయినా అన్నపూర్ణమ్మగారి కొడుకైన గువ్వలచెన్నా అమ్మని గమనిస్తూనే వుండేవాడు. ఆవిడ ఆకలిని జయించడానికి అలసి, సొలసిన కళ్లతో నీరసంగా కుండలోంచి గ్లాసుడు మంచినీళ్ళు తీసుకుని తాగుతోంటే గువ్వలచెన్నా ఆవిడ కళ్ళలోకి చూస్తూ విలవిలలాడి పోయేవాడు. అలా ఆవిడ ఆకలితో నీరసంగా చూసే చూపులు అతడి హృదయంలో చెరగని ముద్ర వేసేసాయి. అప్పటినించి ఎవరి కళ్లలో ఆకలి చూపులు కనిపించినా అతడి గుండె బాధతో గిలగిల కొట్టుకుంటుంది.

ఆ బిచ్చగత్తె కళ్ళలో గువ్వలచెన్నాకి తన తల్లి కళ్ళు కనిపించాయి. తన తల్లి కళ్ళలో వారంలో నాలుగైదు రోజులు కనిపించే అలసట, నిస్త్రాణతో కూడిన చూపు గుర్తుకు వచ్చింది.

ఆయన కళ్ళు చెమరించాయి. వెంటనే చేతిలో వున్న పూరీల పొట్లం ఆమె చేతిలో వుంచి, ' తినమ్మా!' అన్నాడు.

అప్పుడు ఆయనకర్థమైంది. ఈ ముష్టివాళ్ళు ఎంత నీచమైన వాళ్ళో! ఆ దుర్మార్గురాలు ఆయనిచ్చిన పూరీల పొట్లం భద్రంగా తన చిరుగుల సంచిలో దాచుకుని, మళ్ళీ అడుక్కుంటోంది. ఆయనకు తెలుసు. ఆ ముసలిది ఇల్లా అడుక్కుని సంపాదించినదంతా తిరిగి పేదవాళ్ళకి అమ్ముకుని సొమ్ము చేసుకుంటుంది.

ఆయన ఆమె చెయ్యి పట్టుకుని, ' ఏమ్మా! నీకు నాలుగు పూరీలు ఇచ్చా కదా! ఇంకా నీ కక్కుర్తి తీరలేదా' అని అరిచాడు.

ఆ బిచ్చగత్తె ఏడుస్తూ, ' అయ్యా! నేను కూడా బాగా బతికిన దాన్నేనండయ్యా. పదిమందికి వండి పెట్టిన చేతులేనయ్యా నావి. సునామీలో ప్రాణాలు పోగొట్టుకున్న నా కొడుకు, కోడలు మిగిల్చి వెళ్ళిన నలుగురు బిడ్డలు ఇంటిలో ఎండిన కడుపులతో బిక్కు బిక్కుమంటూ నా కోసం ఎదురు చూస్తూ వుంటారయ్యా. ఆ బుల్లి కడుపులకి మీరిచ్చిన ఈ పూరీలే ఆదరువయ్యా. అందరికీ మీ అంత జాలి గుండె వుండదు కదయ్యా? వాళ్ళు తిన్నాక, నేనడుక్కున దాంట్లో ఏమన్నా మిగిలితే నేను తింటానయ్యా. లేకపోయినా గ్లాసుడు మంచినీళ్ళతో నాకు రోజు గదిచిపోతుందండయ్యా.' అంది.

గువ్వలచెన్నాకి ఏడుపు తన్నుకొచ్చింది. 'ఓ స్త్రీ మూర్తీ! ఓ అమ్మ మనసా! అందరి కడుపులూ తడివి తడివి తినిపిస్తావు. నీ ఆకలి బాధ గురించి ఎప్పుడూ పట్టించుకోవు. అందరికీ పెట్టాలనే ఉవ్విళ్ళూరతావు నీకోసం ఏమీ మిగుల్చుకోవు. నీకు శత సహస్ర నమస్సులమ్మా.' అని యావత్తు స్త్రీజాతికి మననసులోనే నమస్కరించుకుంటూ, సంచిలో మిగిలివున్న పూరీ పేకెట్టు, అరటిపళ్ళు గంగాభాగీరథీ సమానురాలైన ఆవిడ చేతుల్లో వుంచాడు. ఆమె వంగి ఆయన కాళ్ళకి

నమస్కరించ బోతుంటే గాబరాగా కాళ్ళు వెనక్కి లాక్కున్నాడు.

అప్పుడాయనకి అనిపించింది.

అవును! మనం కాశీ వెడతాం. మన పాపాలు ప్రక్షాళనం కావించుకోడానికి గంగాస్నానం చేస్తాం. ఆ సమయంలో చేతిలో అరటిపళ్ళు, పసుపు, కుంకుమ, డబ్బు పట్టుకుని, గంగమ్మకి నమస్కారం చేసుకుని, అవన్నీ గంగార్పణం చేస్తాం ఆ గంగమ్మతల్లి మన కాళ్ళు కడిగి, మన పాపాలన్నీ తను తీసుకుని, మనల్ని పవిత్రుల్ని చేస్తుంది.'

ఇప్పుడు తను చేసిన పని గంగాస్నానమాచరించడం కన్న పవిత్రమైనది అన్న తృప్తి ఆయనకు కలిగింది.

❖❖❖❖❖








❖❖❖❖❖

# యుగపురుషుడు

సేకరణ: శ్రీమతి విజయ గొల్లపూడి



తెలుగు జాతి ఉనికిని యావత్ ప్రపంచానికి చాటిన విలక్షణమైన వ్యక్తి.

నాలుగు దశాబ్దాలపాటు చలన చిత్ర పరిశ్రమని రారాజులా ఏలిన నందమూరి తారకరామారావు తెలుగువారెందరికో ఆరాధ్య నటుడు. ఇలలోన శ్రీకృష్ణునిగా, శ్రీరామునిగా తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానటుడు శ్రీ నందమూరి తారకరామారావు. ఎన్.టి.ఆర్ 95వ జయంతి సందర్భంగా ఎన్.టి.ఆర్ గురించి కొన్ని విశేషాలు.

మే 28, 1923న రుద్రధ్గారి నామ సం. వైశాఖమాస శుద్ధ ఏకాదశి సోమవారం సాయంత్రం 4గంటల 32 నిముషాలకు స్వాతి నక్షత్ర లగ్నంలో లక్ష్మయ్యచౌదరి, వెంకటరామమ్మ దంపతులకు జన్మించారు రామారావు. తల్లికి ఆరాధ్యదైవం శ్రీకృష్ణుడు కావడంతో కొడుకు పుడితే కృష్ణుడి పేరే పెట్టాలని అనుకున్నారు. కానీ కొడుకు పుట్టగానే మన ఇంట్లో తారకరాముడే పుట్టాడు అని బావగారు ఆనందంతో అనటంతో వారి మాట కాదనలేక తారకరామారావు అని నామకరణం చేసారు. తరువాత తల్లిగారి కోరికపై రామారావు గారు తన పిల్లలందరికీ పేరు చివర కృష్ణ పెట్టడం జరిగింది.

N.T.R నటజీవితంలో ఆయన క్రమశిక్షణ పాటించటం తప్పనిసరి. అనుకున్న సమయానికి ఖచ్చితంగా షూటింగ్ కి హాజరవ్వటం, ఉదయం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు పని చేయటం, కేవలం ఒక గంట మాత్రమే భోజన విరామం తీసుకునేవారు. వచ్చే ఏడాది వరకు ఏ రోజులో ఎవరికి టైమ్ కేటాయించాలో ముందుగానే డైరీలో నోట్ చేసుకునేవారు. అంత పద్ధతిగా ఉండబట్టే సినిమారంగంలో అత్యుత్తమ స్థాయికి చేరుకున్నారు.

ఎన్.టి.ఆర్ గారికి ఉన్న అలవాటు ఒకటి ఆయనకు ఎక్కడ సన్మానం జరిగినా, తనకు వేసిన దండలను ఇంటికి రాగానే దేముడి పటం ముందు పెట్టి 'ఈ సన్మానం నాది కాదు....మీదే' అని భక్తితో నమస్కరించేవారు.

ఎన్.టి.రామారావుగారి నట జీవితంలో వారు అభినయించిన శ్రీకృష్ణుని పాత్ర గురించి చెప్పుకుని తీరాలి. మొదట్లో వేసిన ఏ కృష్ణుడి పాత్రలో బాగా ఇమడలేదని భావించారో అదే శ్రీకృష్ణుడి పాత్రతోనే తెలుగు ప్రజలందరినీ మెప్పించారు. నిజజీవితంలో కూడా కృష్ణుడంటే ఆయనే అని నమ్మిన జనం N.T.R ఫోటోలను ఇళ్ళలో పెట్టుకుని పూజలు చేసేవారు. అంతకు మునుపు కృష్ణుడి పాత్రలో ఈలపాట రఘురామయ్య నటించి పేరు పొందారు. 'మాయాబజార్' చిత్రంతో రామారావుగారు కృష్ణుడి పాత్ర ఎంతగానో ప్రజాదరణ పొందింది. దర్శకుడు కె.వి.రెడ్డి గారు రూపొందించిన చిత్రాల్లో పాతికేళ్ళలో 18 చిత్రాల్లో N.T.R కృష్ణుడి పాత్ర పోషించారు. ఇలా ఒకే పాత్రను ఇన్నిసార్లు నటించిన నటుడు ప్రపంచంలో ఎవరూ ఉండి ఉండకపోవచ్చు. ఈ విధంగా

ఆయన ప్రపంచ రికార్డ్ నెలకొల్పారనే చెప్పాలి.  శ్రీకృష్ణుడి పాత్రను వేరే నటులు పోషించినప్పటికీ ప్రేక్షకులు కళ, దైవత్వం ఎన్.టి.ఆర్ లో మాత్రమే చూడగలిగారు. సినిమాలలోని అంతర్నాటకాలతో కలిపి మొత్తం 33సార్లు కృష్ణునిగా నటించారు. 'ఇద్దరు పెళ్లాలు' చిత్రం ద్వారా మొదటిసారి కృష్ణుడి పాత్రలో కనిపించారు. కానీ ఒక నిమిషం పాటే ఈ పాత్రలో ఉన్నారు ఈ చిత్రంలో. దర్శక నిర్మాత నాగూర్ కు N.T.R ని కృష్ణుని గెటప్ లో వేయించాలనే వేళావిశేషం ఏమోగాని ఆ ముహూర్తం ఎంతో బలమైనది. భవిష్యత్తులో కృష్ణుని పాత్రలో అద్భుతంగా రాణించటానికి ఈ ముహూర్తమే కారణమని చెపుతారు. 'ఇద్దరు పెళ్లాలు' చిత్రంలో 'మదిలో హాయి కలలే రేపి విరిసే నీ రేయి గోపాల బాలా.....' పాటలో కృష్ణునిగా కనిపిస్తారు. ఈ విషయం చాలా మందికి తెలియదు.  'సొంతవూరు' సినిమాలో కృష్ణునిగా N.T.R నటించిన మొదటి చిత్రం అని ప్రచారంలో ఉంది. ఈ చిత్రంలో రామారావుగారి మేకప్ వయసుకు తగ్గట్టుగా లేకపోవడంతో కృష్ణుడిపాత్రకు అంతగా ఆదరణ లభించలేదు. మళ్ళీ అదే పాత్రకు కె.వి.రెడ్డి గారు 'మాయాబజార్' చిత్రంలో రామారావుగారిని ఎన్నుకున్నపుడు అందరూ విస్తుపోయారు. కాని కళా దర్శకులు గోఖలే స్కెచెస్ తయారుచేసారు. 'మాయాబజార్' చిత్రంలో కృష్ణుడే ప్రధాన పాత్రధారి. కె.వి.రెడ్డి గారు రామారావుగారితో ఈ పాత్రకు మీరు మాత్రమే సరిపోతారని నాకు అనిపిస్తోంది. అని ఆయనకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. కళ్ళలో కొంటెదనం, నడకలో కొన్ని మార్పులు ఉండేలా చూసుకోమని చెప్పారు. ఆ విధంగా 'మాయాబజార్' చిత్రంతో ఆయన కేలండర్ పై కలియుగ కృష్ణునిగా ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఆ తరువాత కృష్ణునిగా వచ్చిన చిత్రం 'శ్రీకృష్ణార్జున యుద్ధం'.

ఇవి క్లుప్తంగా రామారావుగారి శ్రీకృష్ణ వేషధారణ గురించి కొన్ని విశేషాలు. నందమూరి తారకరామారావుగారి 95వ జయంతి సందర్భంగా వాహిని మాసపత్రిక అసమాన నటుడు N.T.R గారికి నీరాజనాలు సమర్పిస్తోంది.

'మదిలో హాయి కలలే రేపి విరిసే నీ రేయి గోపాల బాలా.....'

https://www.youtube.com/watch?v=yO6Of4_Ugz4

❖❖❖❖❖




❖❖❖❖❖




తెలుగు అసోసియేషన్ సిడ్నీ



# సర్దుబాటు లోనే సామరస్య జీవనం (Life Adjustments)

అమరనాధ్ జగర్లపూడి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ - 9849545257

బాల్యం నుండి వృద్ధాప్యం దశ వరకు మానవ జీవితాలు "సర్దుబాటు" (Life Adjustment) తోనే మనుగడ సాగిస్తాయి అందుకే సర్దుబాటు లేని జీవితాలకు కుంగుబాటు తప్పదు. సమాజంలో విభిన్న సంస్కృతులు, మతాలూ, కులాలు, వర్గాలు, ఆశయాలు, ఆచరణలు, అభిరుచులు, అలవాట్ల కలయికల తో సామాజిక జీవనం కూడి ఉంటుంది వీటికి సర్దుబాటు పునాదిరాయి. ఇటువంటి సామాజిక పరిస్థితులలో "మనిషి" జీవనపోరాటం కొనసాగుతూ తనను ఇతరులు ఆమోదించే స్థితిలో మనుగడ సాగించటమే సర్దుబాటు.ముఖ్యంగా మన ఆలోచనా విధానాలకు ఇతరుల ఆలోచనా విధానాలకు తేడాలుండవచ్చు ప్రపంచంలో నివసించే 720 కోట్ల పైగా జనాభాలో ఏ ఒక్కరి ఆలోచన ఇంకొకరి ఆలోచనతో పొసగదు.

మరి మనిషి సంఘజీవిగా మనుగడ సాగించాలంటే సామరస్యంతో కూడిన సర్దుబాటు అత్యంత అవసరమైన విషయం. వేగవంతమైన ఈనాటి ఈ వ్యవస్థలో నలుగురు ఉన్న కుటుంబంలోనే నాలుగు విభిన్న దృక్పధాలు, ఆలోచనలు, అంతరాలు మరియు మాటకు మాటకు మధ్య పెరుగుతున్న అవగాహనా లోపాలు. దాదాపు ఈ రకమైన పరిణామాలు నిత్యం మన ముందర ఉన్న సజీవ చిత్రాలే! ఇక సామరస్యానికి తావెక్కడ? సర్దుబాటుకు చోటెక్కడ? నేను, నా మాటే, నా ఆలోచన అనేవి అంతరాలకు తొలిమెట్టు చిన్న చిన్న విషయాలలోనే అవగాహనా లోపాలు నా మాట, నా అనుభవం, నా ఆలోచన, నా ఆచరణ, నా విలువలు, నా ఆదర్శం ఇలా ఒక వ్యక్తి ప్రవర్తన ఖచ్చితంగా ఇతరులను నొప్పిస్తాయి చివరికి ఇవే మనిషి కి మనిషి మధ్య మానసిక దూరాలను పెంచుతాయి. దాదాపు ఈనాటి సమాజంలోని కుటుంబ వ్యవస్థలలో ఈ ధోరణి పెరుగుతూ మనిషి మధ్య దూరాలను పెంచుతూ సామరస్యం లేని విధంగా సర్దుబాట్లకు విఘాతం కలిగిస్తున్నాయి.

ఈ పరిణామాల ఫలితమే సామజిక సంబంధాలలో మరియు కుటుంబ సంబంధాలలో తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతూ అనేకానేక మానసిక సమస్యలకు కారణాలుగా ఉంటున్నాయి. నేటి ఈ సమాజంలో ఇది ఏ ఒక్కరికో చెందిన సమస్య కాదు. మారుతున్న విలువలకు మారని మనుషులకు మధ్య జరుగుతున్న సంఘర్షణ. అందుకే సర్దుబాటు లేమి తనం రోజు రోజుకూ విశ్వరూపం దాలుస్తూ అనేకానేక అనర్ధాలకు తెరలు లేపుతోంది! ఈ పరిణామాల పర్యవసానమే చాలా సందర్భాలలో మనిషికి మనిషికి మధ్య దూరం పెరగటమే కాదు మనిషికి మనిషిని ఒంటరిని చేస్తున్నాయంటే ఆశ్చర్యం లేదు.

అందుకే "నీకు నచ్చినట్లునువ్వు బతకాలంటే ధైర్యం కావాలి ఎదుట వారికి నచ్చేలా బతకాలంటే సర్దుబాటు కావాలి" సంయమనం, సామరస్యమే సర్దుబాటుకు పునాది "తమలపాకు తో నువ్వు ఒకటి అనగానే తలుపుచెక్క నే రెండు అంటా" అనే విధానాలు సర్దుబాట్లు కాదు సునామీలు సృష్టిస్తాయి. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో సర్దుబాటు తత్వానికి సంబంధించిన లోపాలు ఎక్కువగా కుటుంబ వ్యవస్థ పై గాఢమైన ప్రభావాలు చూపుతున్నాయి. మనిషి సామాజికంగా వ్యవహరించే తీరుకి కుటుంబంతో వ్యవహరించే తీరుకు ప్రస్ఫుటమైన తేడాల వలెనే ఈ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. నాది, నా హక్కు, నా బాధ్యత అనే భావనల వలన ఈ సర్దుబాటు తత్వంలో సమస్యలు ఏర్పడుతున్నాయి.

ప్రధానంగా సామాజిక పరిణామాలు కాలానుగుణం గా మారి పోతూ ఉంటాయి వీటి ప్రభావం ఖచ్చితంగా కుటుంబ వ్యవస్థ లో ప్రతి వ్యక్తి పైనా ఉంటుంది. వీటి పైన సమగ్ర అవగాహన పెంచుకుంటూ మన నుంచి మారే ప్రయత్నాలు జరగాలి. ఉదాహరణకు నా చిన్నతనంలో రేడియో కార్యక్రమాలు చాలా బాగుండేవి ఏమిటో ఈ టీవీలలో ఒక్క ప్రోగ్రామ్ నా మనసుకు హత్తుకోదు అంటే కుదురుతుందా? టీవీల్లోనే మనకు నచ్చిన ప్రోగ్రామ్స్ మనం ఎంచుకోవటమే సర్దుబాటు. చిన్నతనంలో పిల్లలతో ప్రవర్తించే

తీరుకు, యవ్వనప్రాయంలో పిల్లలతో ప్రవర్తించే తీరులో స్పష్టత ఉండాలి ఎందుకంటే ఇల్లు, పాఠశాల, సామాజిక ప్రభావాలు చాలా బలంగా పిల్లల్లో నాటుకుంటాయి ఈ మార్పు పరిమితులు గమనిస్తూ దానికి తగ్గట్టుగానే వారితో మెలగాలి లేకపోతె ఇంట్లో ప్రతి రోజు రామ రావణ యుద్ధాలే! ఇక్కడా సర్దుబాటే ముఖ్యం! అందుకే మనిషి చిన్నతనం నుండి జీవిత చివరి దశ వరకు మారే పరిణామ క్రమంలో శారీరక, మానసిక మార్పుల కనుగుణంగా అవగాహన పెరిగితే ఇక సర్దుబాట్లలో సమస్యలకు అవకాశం ఉండదు.

## జీవితంలో సర్దుబాటు వలన మనకేమిటి!

- తనలోని బలాన్ని బలహీనతలను గుర్తించి తన ప్రవర్తనలో జాగ్రత్త వహించటం
- మారె మార్పుల కనుగుణం గా స్వభావంలో మార్పు చేసుకునే అవకాశాలు మెరుగౌతాయి
- ఇతరులలో అనుకూల దృక్పధాన్ని చూడటం, ప్రతికూలంగా తప్పులు వెదకక పోవటం
- జీవితాన్ని తృప్తిగా గడిపేందుకు ఉపయోగ కరంగా ఉంటుంది
- మన అవసరాలు తీర్చ గలిగే పరిస్థితులు ఏర్పడతాయి
- పరిసర ప్రభావాలకు అనుగుణంగా జీవిత గమ్యాన్ని మలుచుకోవచ్చు
- సందర్భానికి తగ్గట్టుగా మనిషి తనను తానూ మలుచుకునే అవకాశముంటుంది
- జీవన విధానంలో సమతూల్యత సాధించటం
- తన గౌరవాన్ని కాపాడు కుంటూ ఇతరుల గౌరవానికి భంగం కలుగకుండా చూడటం.

## సర్దుబాటు తత్వాన్ని ఎలా సాధించాలి? అంటే ఇలా!


- ఇతరులు చెప్పేది జాగ్రత్తగా వినటం, వినటం వలన మన ప్రవర్తన ఇతరులు ఏ విధంగా ఆమోదించటానికి అనుకూలమో నిర్ణయించుకోవటం
- ఇతరుల ప్రవర్తన, వ్యాపకాలను జాగ్రత్తగా అర్ధం చేసుకొని, వారితో వ్యవహరించే తీరులో మార్పులు చేసికోవటం
- మనమే గెలవాలనే పద్దతి కంటే వాస్తవాలకు తగ్గట్టుగా సర్దుబాటు ధోరణిని అలవర్చుకోవటం
- ఇతరులతో పోల్చుకుంటూ లేదా ఇతరులను వేరే వారితో పోలుస్తూ జరిపే సంభాషణలలో మేలు కంటే కీడే ఎక్కువని గుర్తించి మెలగటం ఇక్కడే చాలా జాగ్రత్తగా ఉండాలి ఎందుకంటె అహాలు దెబ్బతిని సర్దుబాటు కంటే కూడా సమరాలే ఎక్కువగా జరుగుతాయి
- ఒత్తిడి అన్ని విధాలుగా చేటే. బయట సమస్యల ఒత్తిడి ఇంటి దాకా వస్తే ప్రమాదమే. అందుకే ఇంటి వాతావరణానికి తగ్గట్టుగా మనకు మనం మలుచుకోవాలి లేదా మనసులో విషయాన్ని కుటుంబ వ్యక్తులతో చెప్పటం వలన ఘర్షణకు తావుండదు.

మనిషి తన పరిణామ దశలో శారీరక, మానసిక మార్పులకు అనుగుణంగా ప్రవర్తనా నియమాలుండాలి. అందుకే మనకు మనం బతకాలంటే ధైర్యం కావాలి ఇతరులతో బతకాలంటే సర్దుబాటు ఉండాలి! అందుకే జీవితంలో సర్దుబాటు ఉంటె కుంగుబాటుకు బేజారే! అందుకే సర్దుకు పోదాం!

❖❖❖❖❖

# మహరాజా స్వాతితిరునాళ్ ఆరాధన ఉత్సవాలు

శ్రీ గిరిధర్ తిరుమల్లై, సిడ్నీ



ప్రతి ఏడాది లాగే, 21 ఏప్రిల్ 2018 లో సిడ్నీ కర్ణాటక సంగీత ప్రేమికులు స్వాతి తిరునాళ్ జయంతిని జరుపుకున్నారు. స్వాతి తిరునాళ్ ను "king among musicians and musician among kings" అని కూడా అనేవారు. తాళపోల్లి - కేరళ రాష్ట్రపు సంప్రదాయంతో కార్యక్రమ మొదలైంది. పద్మనాభ స్వామి కి పూజానంతరం, పరిపాహి గణాధీప - సావేరి రాగం లో మరియు భావయామి రఘురామమ్ - రాగమాలిక తోటి కార్యక్రమ ఘనంగా మొదలైంది. 2018 లో సుమారుగా ఒక 60 మంది కర్నాటక సంగీత విద్యార్థులు మరియు సీనియర్లు స్వాతి తిరుణాల్ గారి సంగీత బాణీలను, కూర్పులను రసికులకు వినిపించారు. స్వాతి తిరుణాల్ మహారాజుల వారు దాదాపుగా ఒక 200 కు పైగా కృతులను వ్రాసారు - వివిధ భాషలలో. అందులో **"భావయామి రఘు రామం", "భోగీంద్ర శాయినం**", "**దేవ దేవ కలయామి తే**" మొదలైనవి చాలా ప్రసిద్ధినొందిన కీర్తనలు.

ఆ జయంతి కార్యక్రమములో కేరళ రాష్ట్రపు సంప్రదాయ దుస్తులు, మలయాళం భాష వినడము ఎంతో ఆనందదాయకంగా ఉంటుంది. మన సిడ్నీ మహానగరం లో నివసిస్తున్న music teachers వారి వారి విద్యార్థులకు కొత్త కొత్త కీర్తనలు, రాగమాలికలను నేర్పించి వారు కూడా వారి వారి శిష్యులతో టి వేదికపై కూర్చొని అతి మధురంగా ఒక 35 కృతులను చాలా శ్రద్ధ తో పాడారు. కచేరికి వచ్చిన వారికి అర్థమయ్యేలా వ్యాఖ్యాత ప్రతి పాటకు చక్కటి వివరణ అందించారు.

కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు మొదలై 9 గంటలకు ముగిసింది. ముగింపు కూడా చాలా ఘనంగా జరిగింది - అందరు కలిసి, ధనశ్రీ తిల్లాన ( గీతధునికుత క ), మరియు భుజగా షాయినో ల తోటి ముగించారు. ఈ ఏడాది కూడా ఎన్నో కొత్త కీర్తనలు/కృతులతో సంగీతప్రియులను రంజింపచేసింది.

చక్కటి కేరళ విందుతో కార్యక్రమం ముగిసింది, మళ్ళీ 2019 సంవత్సరం లో తిరిగి కలుసుకుందాం అంటూ అందరు బయలుదేరారు. ఈ కార్యక్రమం దండాస్ కమ్యూనిటి హాల్ లో జరిగింది.

http://www.swathithirunal.in/linkfiles.htm

https://www.youtube.com/watch?v=WzWEVTNFJos

https://www.youtube.com/watch?v=STqf5IHAOAs

# క్లౌడ్ టెక్నాలజీ (Cloud Technology)

శ్రీమతి రాఘవి యారసి, సిడ్నీ


ఈ మధ్య కాలములో బాగా వాడుకలోకి వచ్చిన పదం "క్లౌడ్" (Cloud). అస్సలు క్లౌడ్ అంటే ఏమిటి? దీని ప్రాముఖ్యత గురించి ఈ సంచిక లో తెలుసు కుందాము.

ఒక పది సంవత్సరాల క్రిందట మనము మనకి సంబంధిచిన files, documents భద్రపరచు కోవాలంటే మన కంప్యూటర్ హార్డ్ డిస్క్ Hard disk మీదనొ లేక పోతే వేరే Storage device లో భద్రపరచే వాళ్ళము (అప్పట్లో ఫ్లాపీ డిస్క్ Floppy disk లేక పోతే CD సీడీలోనో, లేక పోతే ఫ్లాష్ డిస్క్ లోనో Flash disk - ఈ పరికరాలని మనము External Storgae Devices అంటాము. మనము ఎక్కడి కి వెళ్ళినా మన వెంట మనతో ఈ స్టోరేజ్  డివైజెస్  తీసుకొని వెళ్ళే వాళ్లము. ఆ విధముగా మనకు కావలసిన వారితో డేటా పంచుకొనే వాళ్ళము .



రోజులు మారాయి, మన అవసరాలు మారాయి. మనము సమయముతో పాటే ఇంకా వేగముగా పరిగెడుతున్నాము.  మనము త్వరగా విషయాలను పంచు కోవలసిన అవసరము ఏర్పడినది. ఈ అవసరాలను తీర్చడానికి కనుగొన్న క్రొత్త టెక్నాలజీ పేరే "క్లౌడ్ టెక్నాలజీ".

క్లౌడ్ టెక్నాలజీ తొ మీరు ఎంత డేటా అయినా భద్ర పరచు కోవచ్చు. దానిని మీతో ఎక్కడికైనా తీసుకొని వెళ్ళవచ్చు. మీకు కావలసిన వారితో కావలసిన సమయములొ పంచుకోవచ్చు.  ఎలా అంటారా? ఈ విషయం తెలుసు కోవాలంటే మనము క్లౌడ్ టెక్నాలజీ ప్రొవైడర్స్ గురించి తెలుసుకోవాలి.



క్లౌడ్ సేవలను మనకు అందించే కంపెనీలని మనము క్లౌడ్ ప్రొవైడర్స్ Coud Providers అంటాము. వీళ్ళు మనకు ఈ సేవలను అందిచటానికి పెద్ద పెద్ద సర్వర్స్ ని Servers వాడుతారు. ఈ సెర్వెర్స్ ని డాటా సెంటర్స్ లో వుంచుతారు. ఇట్లాంటి డాటా సెంటర్స్ ఒకొక్క కంపెనీకి ప్రపంచమంతటా వుంటాయి. ఈ సెర్వర్స్ లో వున్న Data డాటా ని మిర్రరింగ్ [Mirrioring] అనే పద్దతి ద్వారా మిగిలిన డాటా సెంటర్ల్ కు పంపుతారు. ఈ రకంగా మన డాటాని మనము ప్రపంచములో ఎక్కడినుండి ఐనా ఇంటెర్నెట్ సహాయముతో వాళ్ళ డాటా సెంటర్స్ కి కనెక్ట్ అయ్యి వాడుకోవచ్చు. మన డాటా ని వేరే వాళ్ళ నుండి భద్ర పరచడానికి చాలా సెక్యూరిటీ Security Mechanismsని వాడుతారు. మనకు బాగా పరిచయమున్న ఒక సెక్యూరిటీ మెకానిజం లాగిన్ క్రెడెన్షీల్స్ Credentials (అనగా Username, Password]. రోజువారీ మనం వాడే గూగుల్ Back up – ఫోటోలు మరి ఇతర documents క్లౌడ్ టెక్నాలజీ ద్వారా మనకు అందుబాటులోకి వచ్చాయి.

పెద్ద పెద్ద కంపెనీలు వాటి Softwareని క్లౌడ్ నుంచి వాడుకుంటాయి – వీటిని SAAS (Software As A Service) అని అంటారు. క్లౌడ్ టెక్నాలజీ లోని ఇంకొక ముఖ్యమైన సేవ PAAS (Platform As A Service). మనము ఈ రోజు వింటున్న Salesforce దీని వుదాహరణ.  SAAS మరియు PAAS గురించి తరువాత సంచిక లో మనము తెలుసుకుందాము.

## SMART Guru

శ్రీమతి విజయ గొల్లపూడి


మన వాహిని మాసపత్రిక కోసం మిత్రులను వారి రచనలు పంపమని కోరటం జరిగింది. ఐతే చాలా మంది తెలుగులో ఎలా టైప్ చేయాలి అని అడిగారు?

Facebook, whats app, messages, e-mail ఇలా మాధ్యమం ఏదైనా కానీ
మన భావాలు అవతలివారికి అచ్చ తెలుగులో తెలియచేయండి. ప్రతి ఒక్కరు తెలుగులో టైప్ చేయండి.
మన తెలుగువారందరి కోసం క్రింద screenshot pictures తో step by step procedure (విధానం) ఇస్తున్నాను.
చిత్రం లో బ్లాక్ మార్కింగ్ చూడండి

Select Settings








Click General





Select Keyboard



| | |
|---|---|
| Next Screen select Keyboards |  |
| Add new Keyboard |  |
| Select Telugu |  |

| | |
|---|---|
| Add new Keyboard |  |
| Check the globe on the Keyboard with క letter |  |
| Telugu keyboard select letters |  |

Shift arrow key for another set of letters




Again to shift to English letters click globe




Play, practice and familiarise with letter positioning, you are the wizard in Telugu typing

మీలో ఎంతమంది తెలుగు కీ బోర్డ్ వాడుతున్నారో తెలియచేయండి vahini@sydneytelugu.org e-mail ద్వారా.

❖❖❖❖❖



# ఓట్స్ ఫ్రూట్ సలాడ్

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

కావల్సిన పదార్థాలు:

ఏపిల్ ముక్కలు, అరటిపండు ముక్కలు, ఖర్జూరం ముక్కలు, బొప్పాయి పండు ముక్కలు, దానిమ్మ గింజలు (సీడ్ లెస్), జీడిపప్పు పలుకులు, గ్లాసు పాలు, మూడు స్పూన్ను ఓట్సు, డాబర్ తేనె, టూటీ ఫ్రూటీ ముక్కలు


పాలు కాచి, ఓట్సు వేసి, పాలలో ఉడికాక, చల్లార్చి, అందులో పళ్లముక్కలన్నీ వేసి, తేనె పోసి కలపాలి. పైన కొంచెం పాలు పోయాలి. ఫ్రిజ్ లో పెట్టాలి. కప్పుల్లో వేసి సర్వ్ చేసేటప్పుడు వెనీలా ఐస్ క్రీమ్ పైన వేసి, ఆకుపచ్చ, ఎరుపు టూటీ ఫ్రూటీ ముక్కలు అద్ది అతిథులకు ఇస్తే చూపులకే కాదు, తినడానికి కూడా చాలా రుచిగా వుంటుంది.



❖❖❖❖❖



❖❖❖❖❖



# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Standard Time (AEST)

## MAY 2018

**Sri Vilambi Vaisakha Ba Padyami to Adhika Jyestha Ba Vidiya**

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | Sydney<br>Sun Rise Set<br>1 6:30 17:13<br>8 6:35 17:07<br>15 6:40 17:01<br>22 6:45 16:57<br>29 6::50 16:54 | **6**<br>Ba Shasti 20:16<br>P.Ashadha 6: 3<br>Va 15: 4 to 16:52 | **13**<br>Ba Dwadasi 3:35<br>Revathi 18: 2<br>Va 6:13 to 7:48 | **20**<br>Su Panchami 7: 9<br>Punarvasu 4:57<br>Va 12:23 to 13:52 | **27**<br>Su Triodasi 22:25<br>Chitra 1: 6<br>Va 6:56 to 8:36 |
| **MON**<br>R - 7:30 to 9:30 | Melbourne<br>Sun Rise Set<br>1 7:01 17:32<br>8 7:08 17:24<br>15 7:14 17:18<br>22 7:19 17:13<br>29 7:25 17:09 | **7**<br>Ba Sapthami 22:53<br>U.Ashadha 9: 5<br>Va 13:35 to 15:24 | **14**<br>Ba Triodasi 2:12<br>Aswini 17: 5<br>Va 13:14 to 14:47 | **21**<br>Su Shasti 4:43<br>Pushyami 3:14<br>Va 15:18 to 16:49 | **28**<br>Su Chaturdasi 23: 2<br>Swathi 2: 5<br>Va 8: 2 to 9:44 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **1**<br>Ba Padyami 11:13<br>Visakha 20:28<br>Va 1: 7 to 2:48 | **8**<br>Ba Astami Full<br>Sravanam 12: 8<br>Va 16:33 to 18:20 | **●15**<br>Ba Chaturdasi 0:18<br>Ba Amavasya 21:43<br>Bharani 15:29<br>Va 2: 3 to 3:32 | **22**<br>Su Sapthami 2:37<br>Aslesha 1:52<br>Va 13:27 to 14:59 | **●29**<br>Su Poornima Full<br>Visakha 3:35<br>Va 7:54 to 9:37 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **2**<br>Ba Vidiya 12: 5<br>Anuradha 22: 9<br>Va 0:45 to 2:28 | **9**<br>Ba Astami 1: 2<br>Dhanista 14:41<br>Va 22:28 to 0:12 | **16** Adhika Jyestam<br>Su Padyami 18:55<br>Kruthika 13:29<br>Va 2:29 to 3:57 | **23**<br>Su Astami 0:54<br>Su Navami 23:40<br>Makha 1: 1<br>Va 8:49 to 10:23 | **30**<br>Su Poornima 0:11<br>Anuradha 5:25<br>Va 11:33 to 13:18 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **3**<br>Ba Thadiya 13:28<br>Jyesta Full<br>Va 4:16 to 6: 1 | **10**<br>Ba Navami 2:49<br>Satabhisham 16:38<br>Va 23:24 to 1: 5 | **17**<br>Su Vidiya 15:57<br>Rohini 11:22<br>Va 4: 4 to 5:32<br>Va 16:26 to 17:52 | **24**<br>Su Dasami 22:46<br>Pubba 0:26<br>Va 7:34 to 9:10 | **31**<br>Ba Padyami 1:51<br>Jyesta 7:41<br>Varjyam Nil |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **4**<br>Ba Chavithi 15:25<br>Jyesta 0:21<br>Varjyam Nil | **11**<br>Ba Dasami 3:52<br>P.Bhadra 17:59<br>Varjyam Nil | **18**<br>Su Thadiya 12:51<br>Mrugasira 9: 4<br>Va 16:42 to 18: 9 | **25**<br>Su Ekadasi 22:15<br>Uttara 0:15<br>Va 8:45 to 10:22 | |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **5**<br>Ba Panchami 17:45<br>Moola 3: 6<br>Va 1:19 to 3: 6<br>Va 13:53 to 15:41 | **12**<br>Ba Ekadasi 4:10<br>U.Bhadra 18:24<br>Va 3:45 to 5:23 | **19**<br>Su Chavithi 9:51<br>Arudra 6:52<br>Va 17:55 to 19:23 | **26**<br>Su Dwadasi 22: 5<br>Hasta 0:32<br>Va 8:43 to 10:22 | Festivals & Holidays |

**sruthi smruthi purananam aalayam karunalayam |**
**namami bhagavadpada sankaram loka sankaram ||**


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

BRAND NEW

# MELBOURNE CITY APARTMENTS FOR SALE



OFF THE PLAN 1, 2 & 3 BEDROOMS from **$489,000***






**Choice Of Melbourne CBD & Southbank Locations**

Walk to city centre, shops, cafés, restaurants, parks, public transport & more.

Easy access to RMIT and Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, residents' lounge, terrace courtyard, BBQ, concierge & more.

**Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**Plus:** House & Land Available in 2 Suburban Locations from $435,000*

Easy access to shopping centres, schools, health services and transport.

Inspect in Sydney office by appointment :
299 Elizabeth Street, Sydney NSW 2000

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

centralequity.com.au

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

**Prices as at 21/3/2018 until sold.*